సాక్షి 24|7
యాదాద్రి భువనగిరి
గురువారం 24-8-2017

**మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి..**


## సెల్ఫీ తీసి పంపండి



రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి. మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి ఈ **9010749922** నంబర్‌కు వాట్సాప్ చేయండి. మీ పేరు, చిరునామా కూడా స్పష్టంగా పంపండి. మీరు పంపిన ఫొటోల్లో ఎంపిక చేసిన వాటిని ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.



ఇటీవల సేకరించి టీఎస్ఐఐసీకి అప్పగించిన భూములు




# సా..గుతున్న సేకరణ..!

## 'ఇండిస్ట్రియల్ పార్క్' భూ సేకరణలో జాప్యం

- 1,000 ఎకరాలు సేకరించాలని లక్ష్యం
- ఇప్పటికి 377.29 ఎకరాల సేకరణ
- సేకరించిన భూముల నడుమ 20 మంది పట్టాదారుల స్థలాలు
- పరిహారం విషయంలో పేచీ..
- ఎకరాకు రూ.25లక్షల నుంచి రూ.30లక్షలు చెల్లించాలని డిమాండ్
- ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రూ.11.60 లక్షలు ఇస్తామంటున్న అధికారులు
- కోర్టును ఆశ్రయించే ఆలోచనలో పట్టాదారులు.. జాతీయ రహదారి వెంట ఉన్న రైతులదీ అదే దారి
- శంకుస్థాపనకు అడ్డంకిగా మారిన సమస్య

"చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ పార్క్‌కు సంబంధించి భూ సేకరణలో తీవ్ర జాప్యం జరుగుతోంది. భూములు కోల్పోతున్న వారు పరిహారం విషయంలో పేచీ పెడుతుండడంతో సమస్య కొలిక్కి రావడం లేదు. వెరసి పార్క్ శంకుస్థాపనకు అడ్డంకిగా మారింది. అధికారులు వారితో పలు దఫాలు చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. చేసేది లేక నోటిఫికేషన్ విడుదలకు సిద్ధమవుతున్నారు. పట్టాదారులు కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**చౌటుప్పల్ :** మండలంలోని దండుమల్కాపురంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయతలపెట్టింది. ఈ పార్క్‌లో 400కు పైగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకు గాను మొత్తం 1,000 ఎకరాల భూమి సేకరించాలని లక్ష్యం పెట్టుకుంది. ఇప్పటి వరకు 128 మంది రైతుల నుంచి 377.29 ఎకరాల భూమి సేకరించింది. భూములు కోల్పోయిన వారికి ఎకరానికి రూ. 11.60లక్షల చొప్పున పరిహారం చెల్లించారు. సేకరించిన ఈ భూమిని - మిగతా 2లో ▶



కేసీఆర్ పాలనను

# కొట్టివేయాలి

- అట్టడుగు వర్గాల సంక్షేమం కోసమే టీ–మాస్ ఆవిర్భావం
- ఏ ఒక్క హామీనీ అమలు చేయని సీఎం కేసీఆర్
- టీఆర్ఎస్ మూడేళ్ల పాలనపై అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత
- ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు తమ్మినేని, గద్దర్
- నల్లగొండలో ఫోరం ఆవిర్భావ సభ

ప్రభుత్వం అసమగ్రంగా జారీ చేస్తున్న వివిధ రకాల నోటిఫికేషన్లను కోర్టులు కొట్టివేస్తున్న తరహాలోనే అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యమై కేసీఆర్ పాలనను కొట్టివేయాలి.

– టీ–మాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు తమ్మినేని, గద్దర్

- నల్లగొండ రూరల్

- వివరాలు 10లో

# అంగీ..లాగూ.. కరువే..



## ఎస్సీ హాస్టల్స్ విద్యార్థులకు అందని దుస్తులు

- నాలుగు జతల క్లాత్‌కు గాను రెండు జతలకే రాక
- గతేడాది బట్టను ఈ ఏడాది లెక్క కింద పంపిణీ
- పాత దుస్తులతోనే సరిపెట్టుకుంటున్న విద్యార్థులు
- సూర్యాపేట జిల్లా విద్యార్థులకు చేరని వస్త్రం
- ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి బట్టల స్టిచ్చింగ్
- ట్రంక్ పెట్టెల కొనుగోళ్లకు పదేళ్ల పూర్తి
- రెండేళ్లనుంచి ఇన్‌చార్జి పాలనలోనే ఎస్సీ సంక్షేమ శాఖ

**నల్లగొండ :** ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులు వేసుకునే అంగికి, తొడుక్కునే లాగుకు కూడా నోచుకోవడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ హాస్టల్స్ పనితీరు ఒకరంగా ఉంటే ఉమ్మడి జిల్లాలో మాత్రం పూర్తి భిన్నంగా కనిపిస్తోంది. ఏడాదినుంచి విద్యార్థులు - మిగతా 2లో ▶

## బిందు సేద్యాన్ని ప్రోత్సహించాలి

- లక్ష్యాన్ని సాధించాలి
- కలెక్టర్ అనితారామచంద్రన్

-సాక్షి, యాదాద్రి

- 16లో

సంస్కృతి, సంప్రదాయాలకు

# పుట్టినిల్లు భారత్

- జపాన్ దేశం ఫికో అధ్యక్షురాలు మసకోసగయ్
- ప్రతినిధులతో కలిసి దత్తాయిపల్లిలో పర్యటన
- బోనాలు, బతుకమ్మలతో గ్రామస్తుల స్వాగతం

భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అని జపాన్ దేశం ఫికో అధ్యక్షురాలు మసకోసగయ్ అన్నారు. తుర్కపల్లి మండలం దత్తాయపల్లి పాఠశాలను బుధవారం ఆ దేశ ప్రతినిధులతో కలిసి సందర్శించారు.

-తుర్కపల్లి (ఆలేరు)



-10లో

బోనం ఎత్తుకున్న జపాన్ యువతి


# సా..గుతున్న సేకరణ..!

మొదటి పేజీ తరువాయి

రెవెన్యూశాఖ ఇప్పటికే టీఎస్ఐఐసీకి అప్పగించింది. కానీ ఆ భూమి స్వాధీనం చేసుకునే విషయంలో కొత్త చిక్కు ఎదువుతోంది. సేకరించిన 377.29 ఎకరాల భూమికి సరిగ్గా నడుమ 20 మందికి చెందిన 81 ఎకరాల భూమి ఉంది. వారు తమ భూములను ఇచ్చేందుకు అంగీకరించడం లేదు. ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.11.60లక్షల పరిహారానికి ఇవ్వబోమంటున్నారు. తమవి సారవంతమైన భూములని, సాగుకు, ఇతర అవసరాలకు ఎంతో అనువైనవని ఎకరానికి రూ.25 లక్షల నుంచి రూ.30లక్షలు చెల్లిస్తేనే ఇస్తామంటున్నారు. ప్రభుత్వం చెల్లించే పరిహారం తమకు ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదని సదరు భూముల పట్టేదారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఎకరానికి రూ.11.60లక్షలు ఇస్తున్నామని, ఎక్కువ ఇవ్వాలంటే చట్టం ఒప్పుకోదని వివరించారు. దీంతో బాధితులు కోర్టును ఆశ్రయించాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

**హైవేకు సమీపంలో ఉన్న రైతులదీ అదే దారి..**

ఇండస్ట్రియల్ పార్క్‌కోసం జాతీయ రహదారికి కొంత దూరంలో ఇప్పటి వరకు 377.29 భూమి సేకరించారు. మరో 622.11 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. ఇప్పటికే సేకరించిన భూమి నడుమ ఉన్న 81 ఎకరాలు పరిహారం విషయంలో సమస్యగా మారగా.. హైవేకు సమీపంలో ఉన్న భూముల యజమానులు, రైతులు పేచీ పెడుతున్నారు. ప్రస్తుతం జాతీయ రహదారికి ఇరువైపులా ఎకరం రూ.కోటి ఎలుకుతున్నందున రూ.11.60లక్షల పరిహారం సరిపోదంటున్నారు. ఈ విషయాన్ని వారు ఇప్పటికే అధికారులకు తేల్చి చెప్పారు. ఎకరానికి రూ. 30లక్షల నుంచి రూ.40లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. తాము ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకున్నా ఎకరానికి రూ.40లక్షలు వస్తుందని ఆ ప్రకారం చెల్లించాలంటున్నారు.



ఇండస్ట్రియల్ పార్క్‌రోడ్డును హైవేకు అనుసంధానం చేసే ప్రాంతం

**కలెక్టర్‌కు నోటిఫికేషన్ కాపీలు..**

377.29 ఎకరాల నడుమ ఉన్న 81 ఎకరాల భూమిని సేకరించి టీఎస్ఐఐసీకి అప్పగించే విషయంలో ఇప్పటికే సదరు పట్టేదారులతో అధికారులు పలు దఫాలు చర్చించారు. వారు అంగీకరించకోవడంతో చేసేదేమీ లేక భూసేకరణకు సంబంధించిన నోటిఫికేషన్ తయారు చేశారు. నోటిఫికేషన్ కాపీలను ఇటీవల కలెక్టర్ కార్యాలయానికి పంపించారు. త్వరలోనే నోటిఫికేషన్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి.

**శంకుస్థాపనకు అడ్డంకిగా మారిన పరిణామాలు**

సేకరించిన భూమి నడుమ ఉన్న 81 ఎకరాలకు సంబంధించి సమస్య పరిష్కారమైతే ఈనెల మొదటి వారంలోనే పార్క్ పనులకు శంకుస్థాపన చేయాలని అధికారులు తొలుత నిర్ణయించారు. ఆ తర్వాత మిగతా భూమి(జాతీయ రహదారి వెంట) సేకరించాలని బావించారు. కానీ, పరిహారం విషయంలో బాధితులు మడత పేచీ పెట్టడంతో సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారమైన తర్వాతే శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం బావిస్తోంది.

### త్వరలోనే శంకుస్థాపన ఉంటుంది



దండు మల్కాపురంలో ఏర్పాటు చేయతలపెట్టిన ఇండస్ట్రియల్‌పార్కు తెలంగాణకే తలమానికంగా మారనుంది. ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. చిన్నచిన్న అడ్డంకులు ఉంటే అధికారులు పరిష్కరిస్తారు. త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమం ఉంటుంది.

**–కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే, మునుగోడు నియోజకవర్గం**

### నిబంధనల ప్రకారమే పరిహారం..



భూసేకరణకు సంబంధించిన నోటిఫికేషన్ తయారు చేశాం. త్వరలోనే కలెక్టర్ విడుదల చేస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తాం. పెంచడం కుదరదు. అలా చేయాలంటే చట్టాన్ని సవరించాల్సి ఉంది. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది. భూమిని సేకరించి టీఎస్ఐఐసీకి అప్పగిస్తాం.

**–ఎస్.సూరజ్‌కుమార్, ఆర్డీఓ**

## నాటిన మొక్కలను సంరక్షించాలి : కలెక్టర్



శ్రీనివాసపురంలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ అనితారామచంద్రన్


**యాదగిరిగుట్ట/ఆలేరు :** మొక్కలు నాటడమే కాదు.. వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో, ఆలేరు మండలం శ్రీనివాసపురంలో బుధవారం మొక్కలు నాటి మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ప్రతి గ్రామంలో మొక్కలు నాటడానికి అందరూ సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా కోటి 30 లక్షల మొక్కలు నాటాలనేది లక్ష్యం కాగా.. ఇప్పటి వరకు 56లక్షల నాటినట్లు చెప్పారు. నాటిన ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాను హరితవనంగా మార్చాలని ఎలుపునిచ్చారు. కార్యక్రమాల్లో జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ క్రిష్ణప్రియ, డీఆర్‌డీఓ వెంకట్రావ్, రైల్వే శాఖ సెక్షన్ ఇంజినీర్ సీతారామారావు, ఎంపీపీలు గడ్డమీది స్వప్న,కాసగళ్ల అనసూయ, జెడ్పీటీసీ కమలమ్మ, తహసీల్దార్లు రామకృష్ణ,విజయకుమారి, ఎంపీడీఓలు సాంబశివరావు, చిలుకూరి శ్రీనివాస్, సర్పంచ్‌లు నిరోష,కమ్లీ పాల్గొన్నారు.

## భూ సర్వే పనుల్లో వేగం పెంచాలి : జేసీ రవినాయక్

**బొమ్మలరామారం :** సమగ్ర భూ సర్వే పనులను వేగవంతం చేయాలని జేసీ రవినాయక్ అధికారులకు సూచించారు. సమగ్ర భూ సర్వే కార్యక్రమంలో భాగంగా మండలంలో పైలెట్ గ్రామంగా ఎంపికైన బోయిన్‌పల్లిని బుధవారం ఆయన సందర్శించారు. గ్రామంలో నిర్వహిస్తున్న భూ సర్వే పనులను ఆయన పరిశీలించారు. రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని కోరారు. కాస్రా పహాణీ రికార్డు ప్రకారం పట్టేదారు పాసు పుస్తకంలో నమోదైన భూముల వివరాలను పరిశీలించి.. బౌగోళికంగా, ఆన్‌లైన్‌లో సైతం తేడాలు ఉంటే సరి చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ జయమ్మ, జిల్లా సర్వే ల్యాండ్ ఇన్స్‌పెక్టర్ మధు సూధన్ ఉన్నారు.

## ఓట్ల విప్లవం రానుంది

ప్రజాయుద్ధనౌక గద్దర్



గద్దర్‌కు స్వాగతం పలుకుతున్న స్థానికులు

**చౌటుప్పల్ :** రాబోవు రోజుల్లో ఓట్ల విప్లవం రానున్నదని ప్రజాయుద్ధ నౌక గద్దర్ అన్నారు. తన వద్ద డ్రైవర్‌గా పని చేసే చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన లింగాల వెంకటేశ్ ఇంటికి బుధవారం రాత్రి వచ్చారు. ఈ సందర్భంగా అభిమానులతో ఆయన సందడి చేశారు. సెల్ఫీలు దిగారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బడుగు, బలహీనవర్గాలు, హరిజన, గిరిజన, మైనార్టీ, అగ్రవర్ణపేదలు తిరగబడుతారని పేర్కొన్నారు. మా ఓట్లు మాకే, పాలన మాదే అన్న అంశంపై తిరుబాటు తప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటికీ సామాజిక తెలంగాణ రాలేదన్నారు. సామాజిక తెలంగాణ వచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. యువత ఉద్యోగాలు రాలేదని నిరుత్సాహ పడవద్దని, కాళ్లు, చేతులు బాగున్నన్ని రోజులు ఏదో ఒక పని చేసి బతకాలని సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని కొనియాడారు. నిజాం, రజాకార్లకు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతికేకంగా పోరాడిన గడ్డ నల్లగొండ అన్నారు.

# అంగీ, లాగూ..కరువే..

మొదటి పేజీ తరువాయి

పాత అంగీ, లాగులతోనే సరిపెట్టుకుంటున్నారు తప్ప, కొత్త దుస్తుల ముఖమే ఎరుగలేదు. బీసీ, ఎస్టీ విద్యార్థులకు నాలుగు జతల దుస్తులు ఇవ్వగా...ఎస్సీ విద్యార్థులకు ఇప్పటివరకు ఒక్క జత కూ డా అందలేదు. ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పటినుంచే ఎస్సీ సంక్షేమ శాఖకు శాశ్వత అధికారి లేకపోవడం విద్యార్థుల పాలిట శాపమై కూర్చుంది. దీంతో శాఖాపరంగా జరగాల్సిన వ్యవహారాలన్నీ వివాదాస్పదంగా మారడంతో ఇన్‌చార్జ్‌లుగా వచ్చిన అధికారులు సైతం తమకేమీ పట్టనట్టు ఇలా వచ్చి అలా వెళ్లిపోతున్నారు. దీంతో వసతిగృహాలపై పర్యవేక్షణ కొరవడడంతోపాటు, విద్యార్థులకు సకాలంలో చేరాల్సిన దుస్తులు అందకుండా పోయాయి.

ఉమ్మడి జిల్లాలో ఎస్సీ వసతి గృహాలు 104 ఉన్నాయి. దీంట్లో సుమారు 8,500 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి నాలుగు జతల చొప్పున ఉచితంగా దుస్తులు పంపిణీ చేయాలి. ప్రభుత్వం ఆప్కోనుంచి వస్త్రాన్ని కొనుగోలు చేసి జిల్లాలకు పంపిస్తుంది. 2016–17కు గాను బీసీ, ఎస్టీ విద్యార్థులకు నాలుగు జతలకు సంబంధించిన క్లాత్ వచ్చింది కానీ, ఎస్సీ విద్యార్థుల విషయంలోనే తీరని నష్టం జరిగింది. జిల్లా అధికారులు సకాలంలో స్పందించకపోవడంతో ఆ ఏడాది జిల్లాకు రావాల్సిన క్లాత్ కాస్త ఆలస్యమైంది. ఉమ్మడి జిల్లా విద్యార్థులకు ఎంత క్లాస్ అవసరమవుతుందో అంచనా వేసి డైరెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది. కానీ జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ఎస్సీ సంక్షేమశాఖ అధికారి నియామకంలో గందరగోళం ఏర్పడింది. అప్పుడు ఇన్‌చార్జ్‌గా ఉన్న అధికారి పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నంలోనే పుణ్యకాలం కాస్తా ముగిసింది. దీంతో గతేడాది ఆగస్టు, సెప్టెంబర్‌లో రావాల్సిన క్లాత్.. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో వచ్చింది. అది కూడా రెండు జతలకు సరిపడా మాత్రమే పంపారు. అప్పటికే పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు హాస్టళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 200 మంది పదో తరగతి విద్యార్థులు గతేడాది బట్టలు తీసుకోకుండానే ఇంటిబాట పట్టారు.

**అప్పటి క్లాత్ ఇప్పుడు...**

2016–17కు గాను పంపిణీ చేసిన క్లాత్‌ను ఈ విద్యాసంవత్సరానికి అని చెప్పి నెల రోజుల క్రితం అన్ని హాస్టళ్లకు పంపించారు. నల్లగొండ, యాదాద్రి జిల్లాల్లోని అధికారులు తమకు కేటాయించిన క్లాత్‌ను తీసుకెళ్లారు. కానీ సూర్యాపేట జిల్లా క్లాత్ మాత్రం నల్లగొండలోనే ఉండిపోయింది. అక్కడి నుంచి సంబంధిత అధికారులు ఎవరూ రాకపోవడంతో నల్లగొండ గోదాములోనే పక్కన పడేశారు. నల్లగొండ జిల్లాలో హాస్టళ్లకు చేరిన క్లాత్‌ను కుట్టిచ్చేందుకు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించామని వార్డెన్లు చెబున్నారు. కానీ ఇప్పటివరకు ఒక్క జత కూడా విద్యార్థులకు చేరలేదు. తెలంగాణ బోనాలు ముగిసి, వినాయక చవితి దగ్గర పడుతున్నా విద్యార్థులకు కొత్త వస్త్రాలు చేరలేదు. శాఖాపరంగా గత అనుభవాల దృష్ట్యా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిన క్లాత్ తిరిగి హాస్టళ్లకు ఎప్పుడు చేరుతుందో కూడా తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. గతంలో దుస్తుల క్లాత్‌ను బ్లాక్ మార్కెట్‌కు తరలించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అదీగాక ఇప్పుడున్న అధికారి ఇన్‌చార్జి అవడంతో ఎస్సీ, ఎస్టీ రెండు శాఖలను సమన్వయ పర్చడంలో పరిపాలన పరంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు.

**జాడలేని ట్రంక్ పెట్టెలు..**

పదేళ్లనుంచి హాస్టల్ విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు ఇవ్వడం లేదు. అప్పట్లో ట్రంక్‌పెట్టెల కొనుగోళ్ల వ్యవహారం పెద్ద వివాదానికి దారితీసింది. దీంతో వాటి గురించి పట్టించుకునే అధికారే లేకుండా పోయారు. సంక్షేమ హాస్టళ్లు, కాలేజీ హాస్టళ్లకు వివిధ రకాల ఫర్నిచర్ కొనుగోలు చేయాలని జిల్లా కొనుగోలు కమిటీ తీర్మానించింది. చర్లపల్లి సెంట్రల్ జైల్లో ఖైదీలు తయారు చేస్తున్న వస్తువులను కొనుగోలు చేసి హాస్టళ్లకు సరఫరా చేసేందుకు ధరలు కూడా ఖరారు చేశారు. సుమారు రూ.57 లక్షల విలువ చేసే ఫర్నిచర్ తెప్పించాలని నిర్ణయించినా ఆచరణకు నోచుకోలేదు. దీంట్లో కొత్త ట్రంక్ పెట్టెలు 4,035 ఉన్నాయి. కేవలం నల్లగొండ జిల్లా వరకే మాత్రమే ఈ ఒప్పందం జరిగింది. నిధులు సర్దుబాటు కాకపోవడం వల్ల ఫర్నిచర్ కొనుగోలు ఆలస్యమైందని అధికారులు చెబుతున్నారు.

### రెండు జతలకు క్లాత్ పంపిణీ చేశాం

ఎస్సీ విద్యార్థులకు రెండు జతలకు సరిపడా క్లాత్ హాస్టళ్లకు పంపించాం. అది కూడా గతేడాదికి సంబంధించింది. ఈ ఏడాది ఇంకా రాలేదు. ఆప్కో నుంచి తెప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ట్రంక్ పెట్టెలు, ఫర్నిచర్ వారం, పది రోజుల్లో హాస్టళ్లకు పంపిణీ చేస్తాం. చర్లపల్లి సెంట్రల్ జైలునుంచి కొనుగోలు చేస్తున్నాం.

**– నరోత్తమ్‌రెడ్డి, ఇన్‌చార్జ్ అధికారి**

### ఉమ్మడి జిల్లా కేంద్రానికి చేరిన క్లాత్ వివరాలు (రెండేసి జతల చొప్పన) మీటర్లలో...

| రకం | జిల్లాకు వచ్చిన క్లాత్ | నల్లగొండ, యాదాద్రి జిల్లాలకు పంపిణీ | ఇంకా మిగిలిన క్లాత్ |
|---|---|---|---|
| ఓణి | 15,400 | 4,930 | 10,410 |
| కమీజ్ | 20,643 | 5,953 | 14,690 |
| పైజామా | 12,986 | 4,710 | 8,276 |
| జేబుక్లాత్ | 4,670 | 1,456 | 3,214 |
| పాయింట్–నెక్కర్ | 11,656 | 4,518 | 7,138 |
| ఫ్రాక్–లంగా | 2,386 | 1,812 | 574 |
| షర్టింగ్ (చొక్కా) | 65,945 | 17,350 | 48,595 |

# సరిహద్దులో అలర్ట్..!

- ఆలగడపలో చెక్‌పోస్ట్ ఏర్పాటు
- పండుగల నేపథ్యంలో పోలీస్ శాఖ ముందస్తు చర్యలు

మిర్యాలగూడ రూరల్ :

ఆంధ్రా- తెలంగాణ సరిహద్దు గ్రామమైన మండలంలోని ఆలడగప మిర్యాలగూడ–కోదాడ రహదారిపై పోలీసు శాఖ చెక్‌పోస్టును ఏర్పాటు చేసింది. వినాయక చవితి, బక్రీద్ పండుగల నేపథ్యంలో జిల్లాలోకి అసాంఘిక శక్తులు ప్రవేశించే అవకాశాలు ఉన్నాయనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్త చర్యగా రూరల్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లా నుంచి నల్లగొండ జిల్లాలోనికి ప్రవేశించే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులు ఉంటే సమాచారం సేకరిస్తున్నారు. పండుగలు పురస్కరించుకుని జిల్లాలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అసాంఘిక శక్తులు ప్రవేశంచే అవకాశం ఉందనే సమాచారంతో చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు ఎస్సై కుంట శ్రీకాంత్ తెలిపారు.


ఆలగడప వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్

**ఇసుక అక్రమ రవాణాకు చెక్**

మూసీనది ఒడ్డున ఆలగడపలో ఏర్పాటు చేసిన పోలీసు చెక్ పోస్టుతో ఇసుక అక్రమ రవాణాదారులు ఆందోళన చెందుతున్నారు. చెక్ పోస్టు సమీపంలో అడ్డువేసి పరిస్థితులను, చెక్‌పోస్టు పనితీరును గమనిస్తూ ఉన్నారు. ఇక్కడి మూసీ నుంచి మిర్యాలగూడ పట్టణం, పలు గ్రామాలకు ఇసుక అక్రమ రవాణా సాగేది. చెక్‌పోస్టు ఏర్పాటుతో వారికి చెక్ పడింది. చెక్‌పోస్టు వల్ల ఇసుక అక్రమ రవాణా చేసే వారి ఆటలు చెల్లే పరిస్థితి లేక పోవడంతో ఇసుక తరలింపును కొన్ని రోజులు నిలిపి వేయాలనే సంకల్పంతో అక్రమార్కులు ఉన్నట్లు తెలుస్తోంది.

**పశువుల అక్రమ రవాణాకు..**

మండలంలోని అవంతీపురంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో వారానికి రెండు రోజులు మంగళవారం, శనివారం పెద్ద ఎత్తున సంత సాగుతుంది. కాగా ఇక్కడ అనుమతులు లేని(జీరో)వ్యాపారం సాగుతుంది. కాగా చెక్ పోస్టు ఏర్పాటుతో పశువుల, గొర్రెలు,మేకలు అక్రమ రవాణాకు బ్రేక్ పడినట్లయింది.

## మృతదేహంతో రాస్తారోకో..


రాస్తారోకో చేస్తున్న గంగన్నపాలెం గ్రామస్తులు

తిప్పర్తి : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో తవిటి జానయ్య కరెంట్ షాక్‌తో మృతిచెందాడని ఆరోపిస్తూ గంగన్నపాలెం గ్రామస్తులు బుధవారం నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై మృతదేహంతో తిప్పర్తిలో రాస్తారోకో నిర్వహించారు. బాధిత కుటుంబానికి పరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని బీసీ కాలనీలో గత నెల రోజులుగా ఇళ్లకు విద్యుత్ షాక్ కోడుతుందని విన్నవించినా పట్టించుకోలేదని, దీంతోనే ఒక నిండు ప్రాణం బలైందని విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాద్యులై విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఎస్‌ఐ శివకుమార్ గ్రామస్తులతో చర్చించి ధర్నాను విరమింపజేశారు. అనంతరం పోస్ట్‌మర్టమ్ నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం విద్యుత్ అధికారులతో గ్రాస్తులతో పాటు జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్ మాట్లాడారు. బాదిత కుటుంబానికి నష్ట పరిహారం కింద 2 లక్షలు, ప్రభుత్వ పక్షనా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అందే పరిహారం ఇచ్చే విధంగా చర్చించారు. దీంతో విద్యుత్ అధికారులు 2 లక్షలు 10 రోజుల్లో ఇచ్చేలా, తమ శాఖ ఆధ్వర్యంలో ప్రమాద పరిహారం ఇప్పిస్తామని హమీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు, బంధువులు మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం గ్రామానికి తరలించారు. సీఐ విశ్వప్రసాద్, ఎస్‌ఐ శావకుమార్‌తో పాటు ఇద్దరు ఎఎస్‌ఐలు, పలువురు కానిస్టేబు ళ్లు ఉన్నారు.

**పలువురి పరామర్శ..**

కరెంట్ షాక్‌తో మృతి చెందిన తవిటి జానయ్య కుటుంబాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నర్సింహారెడ్డి, జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి అదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## 100కిలోల నల్లబెల్లం స్వాధీనం

దామరచర్ల : దామరచర్ల మండలం వాడపల్లిలో లారీ యార్డు వద్ద బుధవారం అక్రమంగా తరలిస్తున్న 100కిలోల నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్టు వాడపల్లి ఎస్‌ఐ రామన్‌గౌడ్ తెలిపారు. మండలంలోని జైత్రాం తండాకు చెందిన అజ్మీరా జమ్మా దాచేపల్లి నుంచి ఆటోలో 100 కేజీల నల్లబెల్లం, 10కేజీల పట్టికను తీసుకుని వస్తుండగా పట్టుకున్నామన్నారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి జమ్మా, ఆటో డ్రైవర్ అడావత్ అశోక్‌లపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సిబ్బంది కిషన్,కాషయ్యా, సంతోష్ తదితరులున్నారు.

## అర్వపల్లిలో చోరీ

అర్వపల్లి : పట్టపడలే దుండగులు తెగబడ్డారు. మండల కేంద్రం శివారులోని కాసర్లపహడ్‌కు వెళ్లేదారిలో ఉన్న దావుల కిష్టయ్య ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. అయితే కుటుంబ సభ్యులంతా ఇంటికి తాళం వేసి వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా దొంగలు తాళం పగులగొట్టి లోనికి వెళ్లి చోరీ చేశారు. ఇంట్లోని వస్తువులన్నీ చిందరవందర చేశారు. సూట్‌కేసు, బ్యాగులు కింద పడేశారు. గ్యాస్‌సిలిండర్, రూ. 1000 నగదును చోరీ చేశారు. సాయంత్రం వ్యవసాయ బావి వద్ద నుంచి కిష్టయ్య ఇంటికి వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి తలుపులు తీసి ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్సై పాపిరెడి ఘటనా స్థలిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## కాలుజారి వాగులో పడిన బాలుడి మృతి

అడవిదేవులపల్లి : కాలుజారి వాగులో పడిన బాలుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన గువ్వల కోటేశ్వర్‌రావు కుమారుడు అఖిల్(3) ఇంటి వద్దే ఆడుకుంటూ ఉన్నాడు. తల్లిదండ్రి వ్యవసాయ భూమి వద్దకు బైక్‌పై వెళ్తుండగా అఖిల్ ఏడ్చుకుంటూ వారిని అనుసరించాడు. అయితే తల్లిదండ్రి అఖిల్‌ను గమనించలేదు. ఈ క్రమంలో అఖిల్ వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న కృష్ణానది బ్యాక్ వాటర్ నీరుపాక వాగులో పడిపోయాడు. కాగా కుమారుడు వస్తున్న విషయాన్ని గమనించని తండ్రి కోటేశ్వర్‌రావు మధ్యాహ్నం ఇంటికి వెళ్లి చూడగా పిల్లవాడు ఇంటి వద్ద లేడు. చుట్టూ పక్కల వారిని విచారించగా పిల్ల వాడు మీ వెనుకనే ఎడ్చుకుంటూ వచ్చాడని చెప్పారు. దీంతో పరిసర ప్రాంతాల్లో చూడగా కనిపించలేదు. ఆ తరువాత గ్రామ సమీపంలోని నీరుపాక వాగు వద్దకు వెళ్లి చూడగా బాలుడు అఖిల్ మృతి చెంది శవమై తేలాడు. దీంతో తన కుమారుడు అఖిల్ శవంగా కన్పించడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వీరి ఆర్తనాదాలు చూసిన స్థానికులు కూడా కంటతడి పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ సంఘటన స్థలంకు చేరుకుని వివరాలను అడిగి తె లుసుకున్నారు. అనంతరం బాలుడిని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అడవిదేవులపల్లి పోలీసులు తెలిపారు.


రోదిస్తున్న బాలుడి తల్లి


అఖిల్ మృతదేహం

**నీటిలో మునిగి యువకుడి..**

బొమ్మలరామారం : స్నానం చేయడానికి వెళ్లిన యువకుడు నీటిలో మునిగి మృతిచెందాడు. ఈ ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ప్యారారం గ్రామానికి చెందిన వనం మహేష్(24) కొంత కాలంగా మూర్చ వ్యాధితో బాధపడుతున్నాడు.ఈ నేపథ్యంలో గ్రామ శివారులోని కొండ పోచమ్మ బావి వద్దకు స్నానం చేయడానికి వెళ్లాడు.మహేష్ బావిలో ఈత కొడుతు స్నానం చేస్తుండగా ఆకస్మత్తుగా ఫిట్స్ వచ్చాయి.దీంతో బావిలో మునిగి మృత్యువాత పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ సైదులు తెలిపారు.

## అనారోగ్యంతో వృద్ధుడి మృతి

మిర్యాలగూడ అర్బన్: అనారోగ్యంతో వృద్ధుడు మృతిచెందాడు. ఈ ఘటన పట్టణంలోని విశ్వనాథ లాడ్జిలో బుధవారం చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండురోజులక్రితం లాడ్జిగదిలో అద్దెకు దిగిన వృద్ధుడు మృతిచెందడంతో గుర్తించిన లాడ్జి నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న వన్‌టౌన్ సీఐ జి.వెంకటేశ్వర్‌రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడిది జనగాం జిల్లా కేంద్రం త్రిపురారి నర్సింహ్మామూర్తి(73)గా గుర్తించారు. మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు.

**పింఛన్ కోసం వచ్చి..?**

నర్సింహ్మామూర్తి పట్టణంలోని కోర్టులో గతంలో పనిచేసిన రిటైర్డ్ స్టెనోగా గుర్తించారు. పెంఛన్ డబ్బుల విషయంలో పట్టణానికి వచ్చి ఉంటాడని భావిస్తున్నారు. అనారోగ్య కారణాలతోనే అతడు మృతిచెందాడని, ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

యాదగిరిగుట్ట: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... చేర్యాల మండలం నాగపురికి చెందిన నర్సయ్య (53) యాదగిరిగుట్ట నుంచి రాజపేట వైపునకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. అదే క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ గౌరాయపల్లి శివారులో ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన నర్సయ్య అక్కడికక్కడే దుర్మరణం చెందినట్టు 108 వైద్య సిబ్బంది తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ–2 నాగిరెడ్డి సందర్శించారు.

# టూరిజం బృందం యాదాద్రి సందర్శన


నిర్మాణ పనులను వివరిస్తున్న కిషన్‌రావు, గీతారెడ్డి


మ్యాప్‌ను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

యాదగిరిగుట్ట (ఆలేరు) : ఇండియన్ ఇన్‌స్టూట్యూట్ ఆఫ్ టూరిజం ట్రావెల్ మెనేజ్‌మెంట్ కాలేజీ బృందం సభ్యులు బుధవారం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వైటీడీఏ వైస్ ఛైర్మన్ కిషన్‌రావు, ఆలయ ఈఓ గీతారెడ్డిలతో ఆలయ పునర్ నిర్మాణ పనులు ఏవిధంగ జరుగుతున్నాయనే విషయాలపై తెలుసుకున్నారు. ఒక గొప్ప ఆలయంగా యాదాద్రి ఏ విధంగా కట్టడాలు జరుపుతున్నారు.. శిల్పాలను ఏ విధంగా చెక్కుతున్నారు.. మొత్తం ఎంతా విస్తీర్ణంలో ఆలయాన్ని అభివద్ధి చేయబోతున్నారనే విషయాలపై బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలేజీ బృందం కోఆర్డినేటర్ సాయిహిందూ మాట్లాడుతూ టూరిజం ట్రావెల్ మెనేజ్‌మెంట్‌కు సంబంధించిన కోర్సులో 15 రోజుల పాటు ఆయా టూరిజం శాఖలపై అవగాహన పెంచుకోవడానికి పర్యటిస్తామని, అందులో భాగంగానే యాదాద్రి క్షేత్రాన్ని సందర్శించామని వెలడించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఇక్కడి ప్రభుత్వం చాలా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం వైటీడీఏ వైస్ ఛైర్మన్ కిషన్ రావు ఆలయ అభివృద్ధికి సంబంధించిన పటాలను వివిధ దేశాల నుంచి వచ్చిన కాలేజీ ప్రతినిధులకు చూపెట్టారు. పెద్దగుట్ట, యాదాద్రి కొండపై ఏ విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయో వెల్లడించారు. కొండకింద దేవస్థానంకు సంబంధించిన తోటలో కాలేజీ బందం సభ్యులతో కలిసి శ్రమదానం చేశారు. అంతకు ముందు ఆలయంలో పూజలు చేసిన వారికి ఆచార్యులు శ్రీస్వామి అమ్మవార్ల ఆ శీస్సులను అందజేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు సత్యనారాయణ, రాంబో టంబో, మొగ్లి, పాదాంగాం, మహేష్ తదితరులున్నారు.

## వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

### నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం
34.5°/24.0°

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 34.7 | 28.5 |
| కోల్‌కతా | 31.8 | 26.8 |
| బెంగళూరు | 28.6 | 20.6 |
| ముంబై | 31.6 | 26.4 |
| చెన్నై | 35.9 | 25.7 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట |
|---|---|---|---|
| నెల్లూరు | 36.9/28.4 | శ్రీకాకుళం | 34.4/25.5 |
| అనంతపురం | 35.4/24.2 | విజయనగరం | 34.4/25.5 |
| చిత్తూరు | 35.3/26.0 | విజయవాడ | 34.3/25.2 |
| తిరుపతి | 35.3/26.0 | ఖమ్మం | 34.2/21.6 |
| కడప | 35.2/27.5 | వరంగల్ | 32.9/25.0 |
| గుంటూరు | 35.2/23.8 | విశాఖపట్నం | 32.7/26.5 |
| కర్నూలు | 35.1/25.0 | హైదరాబాద్ | 32.7/23.8 |
| ఏలూరు | 34.8/26.3 | రంగారెడ్డి | 32.7/23.8 |
| రాజమండ్రి | 34.8/26.3 | మహబూబ్‌నగర్ | 32.7/23.0 |
| తాడేపల్లిగూడెం | 34.8/26.3 | కరీంనగర్ | 31.8/25.6 |
| ఒంగోలు | 34.7/26.1 | మెదక్ | 31.4/21.2 |
| కాకినాడ | 34.6/26.0 | నిజామాబాద్ | 30.5/23.8 |
| నల్లగొండ | 34.5/24.0 | ఆదిలాబాద్ | 29.8/22.1 |

## బుల్లితెర

www.sakshi.com

### SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




**మూవీస్ నౌ**
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




**హెచ్‌బీవో**
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



**స్టార్ గోల్డ్**
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



**మా మూవీస్**
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



**జీ సినిమా**
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

## తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**
ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 5 ఖాళీ ఉన్నాయి

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

**గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ**



## యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు** : ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



# పశువుల్లో 'పొదుగు వాపు'.. నివారణ

హుజూర్‌నగర్ రూరల్ :

పాడి పశువులకు వచ్చే పొదుగు వ్యాధిని రొమ్మువాపు వ్యాధి అని కూడా పిలుస్తుంటారు. సాధారణంగా ఈవ్యాధి అపరిశుభ్ర వాతావరణం వల్ల వ్యాపిస్తుంది. తొలి ఈత పశువులలో వచ్చే పొదుగు వాపు వ్యాధి అత్యంత ప్రమాదకరమైందని హుజూర్‌నగర్ మండల పశువైద్యాధికారి కొండేటి వీరారెడ్డి హెచ్చరిస్తున్నారు. పశుపోషకులు పాడి పశువులపై మరింత శ్రద్ధ వహిస్తే ఈ వ్యాధిని నివారించవచ్చని సూచిస్తున్నారు. పొదుగు వాపు వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలు వివరాలు ఆయన మాటల్లోనే..



వాపునకు గురైన గేదె పొదుగు

### కారణాలు..

- తొలిఈత పశువులు చూలు దశలో ఉన్నప్పుడు పొదుగు ఆరోగ్యకరంగా అభివృద్ధి చెందక పోవడం.
- పొదుగు, రొమ్ములు అప్పుడే తయారు అవుతాయి. రొమ్ములు సున్నితంగా ఉంటాయి. కనుక పాలు తీసే సమయంలో రొమ్ము చేతి రాపిడికి గురై రొమ్ము వాపు వస్తుంది.
- వాపు ఎక్కువగా పశువు ఈనిన 2వ రోజు నుంచి 2 నెలల వరకు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.





### లక్షణాలు

- నాలుగు రొమ్ముల్లో పాలు ఎక్కువగా ఇచ్చే రొమ్ముకే ఈవాపు వస్తుంది.
- పాలు పితుకున్న సమయంలోనే రొమ్ము లావుగా వాచి ఎర్రగా గట్టిగా వేడిగా మారి నొప్పిగా ఉండి పాలు పిండనీయదు.
- ఫలితంగా పాలధార సన్నగా వస్తుంది.
- ఆరొమ్ము నుంచి వచ్చే పాలలో ఎటువంటి తేడా ఉండదు. మిగతా రొమ్ముల నుంచి వచ్చే పాల వలనే ఉంటాయి. కాని పాల దిగుబడి తక్కువగా ఉంటుంది.
- నిర్లక్ష్యం చేసిన ఎడల రొమ్ము చర్మం ఊడి గాయం ఏర్పడుతుంది. ఆవ్యాధి ఇతర రొమ్ములకు వ్యాపించే ప్రమాదం ఉంది. సరైన వైద్యం చేయించని ఎడల పాలు ఆగిపోయి రొమ్ములు ఊడిపోయే ప్రమాదం కూడా ఉంది.

### చికిత్స

- గమనించిన వెంటనే వాపు మీద ఐస్ పెట్టాలి. తద్వారా దాని వాపు ఉధృతిని తగ్గించవచ్చు.
- పశువైద్యుని సలహా మేరకు వాపులకు, నొప్పులకు ఆంటీ హిస్టమిన్ ఇంజక్షన్ వేయించాలి.
- రొమ్ము చర్మం ఊడి గాయం ఏర్పడితే జింక్ మరియు బోరిక్ పౌడర్ రాయాలి.
- పొదుగు పునరుద్ధరణకు తగు విటమిన్‌లు, మినరల్స్ (ఖనిజ లవణముల మిశ్రమం) ఇప్పించాలి.
- రొమ్ముకు గాయం పెద్దగా ఉంటే యాంటీబయాటిక్ ఇంజక్షన్లు ఆ పశువుకు రెండు పూటలా ఇప్పించాలి.



డాక్టర్ కె. వీరారెడ్డి, పశువైద్యాధికారి

### నివారణ చర్యలు

- పశువు ఈనడానికి నెల రోజుల ముందు నుంచి ఉదయం, సాయత్రం పొదుగును మర్ధన చేయాలి. తద్వారా రక్త ప్రసరణ పెరిగి పొదుగు ఆరోగ్యంగా తయారవుతుంది.
- పొదుగు అలవాటు పడే వరకు పాలను సున్నితంగా తీయాలి. రొమ్ము మొత్తాన్ని చేతిలోనికి తీసుకుని నెమ్మదిగా వత్తుతూ పాలు పిండాలి. కానీ బొటన వేలును మలిచి నొక్కి పిండటం, రెండు వేళ్లతో పాలు పిండటం చేయరాదు.
- పశువుకు సకాలంలో నట్టల నివారణ మందు తాగించాలి. తద్వారా పశువు ఆరోగ్యకరంగా, బలంగా ఉంటుంది.
- పశువు 8 నుంచి 10 నెలల చూడి (పొదుగు తయారుదశ) లోనే విటమిన్స్, మినరల్స్ (ఖనిజలవణ మిశ్రమము) ఇప్పించవలెను.
- పశువుకు విటమిన్ 'ఈ' మరియు 'సెలినియం' ఇంజెక్షన్‌ను ఈనడానికి 30 రోజుల ముందు ఒక దఫా మరియు ఈనిన తర్వాత 7వ రోజు రెండో దఫా ఇప్పించాలి.
- అలాగే విటమిన్ 'ఏ,డీ,ఈ' ఇంజెక్షన్ పశువు ఈనడానికి 15 రోజుల ముందు ఒక దఫా ఈనిన తర్వాత 5వ రోజు రెండో దఫా ఇప్పించాలి.

ఇలా చేసినట్లయితే పశువులను పొదుగు వాపు వ్యాధి నుంచి కాపాడమే కాకుండా పాల దిగుబడి పెంచుకోవచ్చు, డబ్బును కూడా ఆదా చేసుకోవచ్చు.



**చికెన్ (సుగుణ)**

| స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|
| రూ.141 | రూ.165 |

## భవిష్యం

**మేషం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

**వృషభం:** రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



**మిథునం:** దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

**కర్కాటకం:** పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

**సింహం:** ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

**కన్య:** పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

**తుల:** ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

**వృశ్చికం:** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.


**ధనుస్సు:** పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

**మకరం:** కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.


**కుంభం:** వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

**మీనం:** పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు







**భువనగిరి :** పట్టణంలోని కుమ్మరివాడ మసీద్ ఎదురుగా ఉన్న ప్రధాన డ్రెయినేజీలో చెట్లు పెరగడంతో పాటు కాలువ్లో మట్టి నిండిపోయింది. దీంతో దోమలు వ్యాపించి రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. కాల్వలో పెరిగి చెట్లను తొలగించి కాలువను శుభ్రం చేయాలని కోరుతున్నాం.

**- జెర్రిపోతుల గణేష్, భువనగిరి**

## వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్ : 99492 36458**

# నత్తనడకన రైల్వే బ్రిడ్జి పనులు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

**బీబీనగర్ :** మండల కేంద్రం నుంచి పోచంపల్లి, నాగిరెడ్డిపల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో రైల్వే గేట్ మీదుగా నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. బ్రిడ్జి నిర్మాణ పనులకు అప్పట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రూ.17.20కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇందులో రైల్వేశాఖ నుంచి రూ.5.40 కోట్లు, ఆర్‌అండ్‌బీ నుంచి రూ.12.85కోట్లు కేటాయించారు. 700 మీటర్ల మేరకు బ్రిడ్జి నిర్మాణ పనులను 2014లో ప్రారంభించారు. ప్రారంభమై మూడేళ్లు కావస్తున్నా నేటికీ పనులు మాత్రం సగం మేరకే పూర్తయ్యాయి. ఇంకా కొన్ని చోట్ల ఫిల్లర్ల దశలోనే ఉన్నాయి. ఇందులో రైల్వే శాఖ పరిధిలోని నిర్మాణ పనులు చివరి దశకు చేరాయి. కానీ ఆర్ అండ్‌బీ పరిధిలోని బ్రిడ్జి నిర్మాణానికి స్థల సేకరణ, నష్ట పరిహార విషయంలో జాప్యం జరుగుతుండడంతో పనులు ముందుకు సాగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. బీబీనగర్ నడికుడి రైల్వే మార్గం కావడంతో తరుచూ రైళ్ల రాకపోకలు వస్తుండటంతో 5నిమిషాలకు ఒకసారి గేటు పడుతుంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి పనులు

### త్వరగా పూర్తి చేయాలి



బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరుచూ గేట్ పడుతుండడంతో సమయానికి ఎక్కడికి చేరుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రజా ప్రతినిధులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాం. **- సురకంటి జంగారెడ్డి, బీబీనగర్**

## న్యూస్ బాక్స్

### విమోచన దినాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

**భువనగిరిఅర్బన్ :** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని బీజేపీ పట్టణశాఖ అధ్యక్షుడు చంద మహేందర్‌గుప్తా అన్నారు. బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో బుధవారం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రావుల సత్తయ్య, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి ఎండి మహమూద్, చిట్టిప్రోలు శ్రీధర్, బలరాం, బలరాం, కౌన్సిలర్లు రఘునాథ్, దశరథ, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహాచారి, సుధాకర్ పాల్గొన్నారు.

### జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలి

**భువనగిరిటౌన్ :** ఈ నెల 27,28 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే డీఎస్ఎంఎం( దళిత శోషణ్ ముంక్తి మంచ్) జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరిలో కేవీపీఎస్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు అన్నంపట్ల క్రిష్ణ, మన్నె రాజు, ఆన్మగంటి రాజు, వెంకన్న, ముత్యాల స్వాయి, చింతల శివ, హరిదీప్, నరేష్ పాల్గొన్నారు.

### బీజేపీ నాయకుల సంబురాలు

**భువనగిరిఅర్బన్ :** త్రిపుల్ తలాక్‌పై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి మహమూద్ ఆధ్వర్యంలో బుధవారం భువనగిరిలోని వినాయక చౌరస్తా వద్ద సంబురాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాశం భాస్కర్, నర్సింగ్‌రావు, జగన్‌మోహన్ రెడ్డి, రమేష్, చంద మహేందర్‌గుప్తా నర్సింగ్‌రావులు పాల్గొన్నారు.

### మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**భూదాన్‌పోచంపల్లి :** మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టితో స్వయంగా వినాయక విగ్రహాలను తయారు చేశారు. ఈ విగ్రహాలను బుధవారం ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ వంగూరి పాండు, ప్రిన్సిపల్ యుగేందర్, స్వాతి, పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ గో సంరక్షణకు కృషి చేయాలి

**భువనగిరి అర్బన్ :** ప్రతిఒక్కరూ గో సంరక్షణకు కృషి చేయాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. బుధవారం సాయంత్రం భువనగిరిలో గోరక్షా చట్టంపై ఏర్పాటు చేసిన గోరక్షా గర్జన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గో సంరక్షణ కోసం తెలంగాణలో లక్షమంది సైనికులను తయారు చేస్తామన్నారు. హిందువులు పూజించే ఆవులను వధిస్తే ఊరుకోబోమన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి చాటుమాటుగా ఆవులను రాజధానికి తరలించి గోవధ చేస్తున్నారన్నారు. అక్రమంగా తరలిస్తున్న గోవులను భజరంగ్‌దళ్, హిందువాహిని కార్యకర్తలు ఎక్కడికక్కడ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. అయోధ్య ఆలయం నిర్మాణం తర్వాత కాశీ, బద్వార్ ఆలయ నిర్మాణాల కోసం హిందూ సమాజం సంకల్పం తీసుకుందన్నారు. ధర్మరక్షణ కోసం సంకల్పం చేసి అందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు రాజాసింగ్‌ను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, బోధానంద స్వామి, న్యాయవాదులు రంగి రామకృష్ణ, ప్రతాప్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కట్టెగొమ్ముల రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రచ్చ సురేష్, ప్రముఖ ధార్మిక వేత్త సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి, సూదగాని రవికుమార్, శ్రీరామ్ సేన జాతీయాధ్యక్షులు శ్రీరామ్ హిందూ తురగ, అజయ్‌భాయ్, అయ్యప్ప సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మంచికంటి ధనుంజయ్య, ప్రధాన కార్యదర్శి నాయిని బుచ్చిరెడ్డి, తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి రామచంద్రారెడ్డి, హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు లలిత్‌కుమార్, పోల శ్రీనివాస్‌గుప్తా, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్

## లోకల్ వాయిస్

### రోడ్డు పనులు పూర్తి చేయాలి



**భూదాన్‌పోచంపల్లి :** పోచంపల్లి నుంచి బీబీనగర్ డబుల్ రోడ్డు పనులు మొదలు పెట్టి ఏడాది అవుతుంది. రోడ్డంతా తవ్వి వదిలేశారు. పనులు చేపట్టి మధ్యలో వదిలేయడంతో రోడ్డంతా అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరుతున్నాం.

**- ఆనంద్‌చారి, భూదాన్‌పోచంపల్లి**

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

### పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

**వలిగొండ :** పండుగలను ప్రతిఒక్కరూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తహసీల్దార్ యాదయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఎస్ఐ రాఘవేంద్రగౌడ్ మాట్లాడుతూ పోలీసు అనుమతులు తీసుకున్న తరువాతనే విగ్రహాన్ని ప్రతిష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎన్నం శివకుమార్, నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు తడక వెంకటేశం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు చేరాల ప్రకాశ్, కోఆప్షన్‌సభ్యుడు జహంగీర్‌పాష, చిల్వేరు బాలనర్సింహ, శెట్టి శ్రీనివాస్, మల్లారెడ్డి, పాండు, కీర్తి సంజీవ, వెంకటేశం, గిరి, కుమార్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దూరవిద్యలోనూ 'సెమిస్టర్'

## డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కొత్తగా చాయిస్ బేసిడ్ క్రెడిట్ సిస్టమ్

- దేశంలోనే తొలిసారిగా అమలు చేస్తున్న యూజీసీ
- డిగ్రీ, పీజీల్లో చేరేందుకు నేడు గడువు
- 13 అధ్యయన కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ




నల్లగొండ :

డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యా విధానంలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం అమలు చేస్తున్న పద్ధతికి స్వస్తి చెప్పి ఈ విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దేశంలోనే తొలిసారిగా దూరవిద్యలో సెమిస్టర్ విధానం అమలు చేయడం జరుగుతోంది. యూజీసీ నిబంధనల మేరకు చాయిస్ బేసిడ్ క్రెడిట్ సిస్టమ్ ద్వారా అభ్యర్థులు సులువైన మార్గంలో వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందడమేగాక ఉత్తీర్ణులయ్యే అవకాశం ఏర్పడింది. రాష్ట్రంలోనే ఉత్తమ ఫలితాలు సాధించిన ఓపెన్ యూనివర్సిటీల్లో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. కొత్తగా ప్రారంభం కాబోతున్న సెమిస్టర్ విధానంపైన ఇప్పటికే కౌన్సిలర్లకు, విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి యూనివర్సిటీల్లో ప్రవేశాలు గురువారంతో ముగియనున్నాయి.

**అధ్యయన కేంద్రాలు ఇవీ..**

నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలు (నల్లగొండ), కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (మిర్యాలగూడ), ప్రభుత్వ జూనియర్ కాలేజీ (ఆలేరు), ఎస్వీ కాలేజీ (సూర్యాపేట), ప్రభుత్వ జూనియర్ కాలేజీ (నాగార్జునసాగర్), ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (దేవరకొండ), ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ (భువనగిరి), కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ (కోదాడ), ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ (నల్లగొండ), ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (రామన్నపేట), రామకృష్ణ డిగ్రీ కాలేజీ (హాలియా), ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ (హుజూర్‌నగర్), ప్రభుత్వ జూనియర్ కాలేజీ (మోత్కూరు).

**అర్హులు వీరే..**

గతంలో రెండు సార్లు అర్హత పరీక్ష రాసిన అభ్యర్థులు, ఓపెన్ ఇంటర్ పాసైనవారు, ఐటీఐ రెండేళ్లు పాసైన వారు, పాలిటెక్నిక్ పాసైనవారు అడ్మిషన్ తీసుకునేందుకు అర్హులు.

**ఫీజుల వివరాలు..**

బీఏ, బీకాం, సైన్స్ అభ్యర్థులు సెమిస్టర్‌కు రూ.2,150 ఫీజు చెల్లించాలి. ప్రాక్టికల్స్‌కు అదనంగా రూ.800లు చెల్లించాలి. ఎంఏ, ఎంకాం, ఎంబీఏ, ఎమ్మెస్సీల్లో ప్రవేశాలు కూడా గురువారంతో ముగియనున్నాయి. ఎంబీఏలో చేరాలనుకునే అభ్యర్థులు ఐసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత పొంది ఉండాలి. ఈ ఏడాది నుంచి ఎంబీఏ రెండేళ్ల కోర్సుగానే అమలు కానుంది. మూడేళ్ల కోర్సు కాలపరిమితిని తగ్గించారు. గతంలో నాలుగు సబ్జెక్టులు ఉండేవి. ఇప్పుడు సెమిస్టర్ విధానం కాబట్టి ఏడు సబ్జెక్టులు ఉంటాయి. అభ్యర్థులు తెలంగాణ స్టేట్ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో డెబిట్ లేదా క్రెడిట్ కార్డు ద్వారా దరఖాస్తు చేయాలి.

**దేశంలోనే తొలిసారిగా..**



ఎలాంటి విద్యార్హత లేకుండా డిగ్రీలో చేరాలనుకునే వారికి ఇదే చివరి అవకాశం. కొత్త అడ్మిషన్ల కోసం కొద్ది రోజులుగా జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నాం. అధ్యయన కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతోంది. డిగ్రీ నుంచి పీహెచ్‌డీ వరకు అడ్మిషన్లు పొందే అవకాశం ఉంది. దేశంలోనే తొలిసారిగా అంబేద్కర్ యూనివర్సిటీలో సెమిస్టర్ విధానం అమలు చేస్తున్నాం. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి.

**- డా.బి.ధర్మానాయక్, నల్లగొండ రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్**



## 'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ నుంచి టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయనున్నట్టు వెల్లడించారు.

**శిక్షణలో నేర్పించే అంశాలు..**

**బేసిక్స్‌లో..**

మెథడ్స్ ఆఫ్ కటింగ్, మెథడ్స్ ఆఫ్ స్టిచింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, శారీ పెటికోట్స్.

**బ్లౌజెస్‌లో..**

రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేర్ నెక్, హైనెక్, బ్యాక్‌ఓపెన్, కాలర్‌నెక్, ప్యాచ్‌వర్క్, బోట్‌నెక్, ప్రిన్సెస్‌కట్ బ్లౌజెస్.

**శిక్షణ తేదీలు**

30.8.17 నుంచి 17.8.17 వరకు (25 రోజులు)
ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

**రిజిస్ట్రేషన్ తేదీలు**

14.8.17 నుంచి 29.8.17 వరకు.
ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు..

**ఫీజు :** 2,000

**రిజిస్ట్రేషన్లు, శిక్షణ స్థలం :** అనూ బ్యూటీపార్లర్, రవీంద్రనగర్, వినాయక టెంపుల దగ్గర, నల్లగొండ.

**వివరాలకు..**

**సెల్ : 7730881499** నంబర్‌ను సంప్రదించగలరు.

## విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లు ఇవ్వాలి : పీడీఎస్‌యూ

**నల్లగొండ టౌన్ :** ఉన్నత చదువులకు గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లను ఇవ్వాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇందూరు సాగర్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉచితంగా బస్‌పాస్‌లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నల్లగొండ ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయాలన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం పట్టణాలకు రావాలంటే వ్యయప్రయాసలు తప్పడం లేదని వాపోయారు. అలాగే సమయానికి బస్సులు లేకపోవడం వల్ల విద్యార్థులుఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను నడపాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ఎంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు ఎర్ర అఖిల్‌కుమార్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీవీచారి, నూనె సురేశ్, జిల్లా నాయకులు బయ్యం వికాస్, దామెర రాకేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**నల్లగొండ టూటౌన్ :** నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిగ్రీ, పీజీ విభాగాల్లో బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎన్జీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. నాగేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28వ తేదీన ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు సంబంధిత డిపార్ట్‌మెంట్లలో హాజరు కావాలని కోరారు. పోస్టులకు కనీస అర్హత సంబంధిత సబ్జెక్ట్ నుంచి పీజీలో 55 శాతంతో పాస్ అయి ఉండాలని, పీహెచ్‌డీ చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. డిగ్రీ విభాగంలో గణితం -01, రసాయనశాస్త్రం -01, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ-01, పీజీ విభాగంలో ఆర్గానిక్ కెమిస్ట్రీ-01, ఎంకామ్-01 పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు.

# నందకిశోర్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**సూర్యాపేట :** మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, సూర్యాపేటకు చెందిన అలువాల నందకిశోర్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా పురస్కారం వరించింది. చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్‌లో నిర్వహించిన వేడుకల్లో రామ్‌చరణ్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఉత్తమ సేవలందించిన నందకిశోర్‌ను రామ్‌చరణ్ అభినందించారు. ఈ సందర్భంగా నాగబాబు, అఖిలభారత అధ్యక్షుడు స్వామి నాయుడుకు నందకిశోర్ కృతజ్ఞతలు తెలిపారు.



రామ్‌చరణ్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటూ నందకిశోర్

# విద్యాశాఖకు ఇన్‌చార్జీలే దిక్కు

- జిల్లాలో 16 మండలాలకు ఇన్‌చార్జి ఎంఈఓలే
- పాఠశాలలపై కొరవడిన పర్యవేక్షణ



ఆలేరులోని ఎమ్మార్సీ భవనం

ఆలేరు :

ప్రాథమిక స్థాయిలో ప్రణాళికల అమలు..విద్యాబోధనపై పర్యవేక్షణ చేయాల్సింది మండల విద్యాధికారే. కానీ అంతటి ప్రాధాన్యమున్న ఈ పోస్టుల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలోని 16 మండలాల్లో ఇన్‌చార్జి ఎంఈఓలే కొనసాగుతున్నారు. రెగ్యులర్ ఎంఈఓలు లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో బోధనపై ప్రభావం చూపుతుంది. ప్రాథమిక స్థాయిలో పాఠశాలలు, ఉపాధ్యాయులపై పర్యవేక్షణ కొరవడుతుంది. మండలాల్లోని సీనియర్ గెజిటెడ్ హెచ్‌ఎంలకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నారు. అంతేకాకుండా జిల్లాలో 16 మండలాలుండగా 11 మందిని మాత్రమే ఇన్‌చార్జ్ ఎంఈఓలుగా నియమించారు. దీంతో ఒక్కో ఇన్‌చార్జి ఎంఈఓ 2 లేదా 3 మండలాల బాధ్యతలను చూస్తున్నారు. దీంతో సర్కార్ స్కూళ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారుతుంది. దీని ప్రభావం పది ఫలితాలపై పడే అవకాశముందని పలువురు వాపోతున్నారు.

### కొరవడుతున్న పర్యవేక్షణ

సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినా వారు పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించలేకపోతున్నారు. వారు పనిచేసే ఉన్నత పాఠశాలను గాడిలో పెట్టలేకపోతున్నారు. అంతేకాకుండా తాము తాత్కాలికమే అన్న భావనతో కీలకమైన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు. అయితే కొన్ని చోట్ల తోటి ప్రధానోపాధ్యాయులే ఎంఈఓల స్థానంలో ఉండడంతో ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు వీరి ఆదేశాలను లెక్క చేయడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాఠశాలల పనితీరు, విద్యాబోధన మెరుగుపర్చడంలో వెనకబడిపోతున్నట్లు తెలుస్తుంది. అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు మొక్కుబడిగా పాఠశాలలకు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో వీరు హాజరుకావాల్సి ఉంటుంది. ఉన్నతాధికారులకు ఆదేశాలు నిర్వర్తించడం వంటి పరిపాలన పరమైన

| జిల్లాలో పాఠశాలల వివరాలు ఇలా.. | |
|---|---|
| ఉన్నత పాఠశాలలు | –153 |
| ప్రాథమికోన్నత పాఠశాలలు | –63 |
| ప్రాథమిక పాఠశాలలు | –466 |
| ఎయిడెడ్ పాఠశాలలు | –11 |
| కేజీబీవీ | –9 |
| ఆదర్శ పాఠశాలలు | –6 |

విధులకే పరిమితమవుతున్నారు. బోధన పరమైన, విద్యా ప్రమాణాలు పెంపొందించడం, పాఠశాలల నిర్వహణపై అజమాయిషి ఉండడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### డీఈఓపై అదనపు భారం

జిల్లాలు ఏర్పాటు కాకముందు పాఠశాల విద్యాశాఖలో 3 అంచెల పర్యవేక్షణ విధానం అమలులో ఉండేది. మండల స్థాయిలో ఎంఈఓ, డివిజన్ స్థాయిలో డిప్యూటీ డీ ఈఓ, జిల్లా స్థాయిలో డీఈఓ ఉండేవారు. డిప్యూటీ డీఈఓ పోస్టుల రద్దుతో డీఈఓలపై అదనపు భారం పడింది. డిప్యూటీ డీఈఓల బాధ్యతలను కూడా డీఈఓనే నిర్వహిస్తున్నారు. దీంతో డీ ఈఓలకు అదనపు భారం తప్పడం లేదు.

### రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలి



రెగ్యులర్ ఎంఈఓలు లేకపోవడంతో విద్యాప్రగతి కుంటుపడుతోంది. ప్రాథమిక స్థాయిలో పాఠశాలలు, ఉపాధ్యాయులపై పర్యవేక్షణ కొరవడుతుంది. పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు. తక్షణమే రెగ్యులర్ ఎంఈఓలను నియమించాలి.

*- బల్ల ఉపేందర్, పీఆర్టీయూ (టీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి*

### త్వరలో సమస్య పరిష్కరిస్తాం



రెగ్యులర్ ఎంఈఓలు లేని కారణంగా పాఠశాలల పర్యవేక్షణ కరువైన మాట వాస్తవమే. విజయదశమి నాటికి బదిలీలు, ప్రమోషన్లు చేపట్టి సమస్య పరిష్కారిస్తాం. అప్పుడు రెగ్యులర్ ఎంఈఓలు నియామకమయ్యే అవకాశముంది. ఇబ్బంది ఉన్నప్పటికీ విద్యాప్రగతిపై పూర్తిస్థాయిలో దృష్టిసారిస్తున్నాం.

*- రోహిణి, డీఈఓ*

## అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

- టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

**మోత్కూరు :** అన్ని సామాజిక వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని టీఆర్‌ఎస్ రైతు విభాగం రా ష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్‌చౌరస్తాలో రెడ్డి హాస్టల్ భవనానికి 15 ఎకరాల స్థలాన్ని కేటాయించి నిర్మాణంకోసం రూ. 10 కోట్లు మంజూరుచేసిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి బుధవారం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం అభివృద్ధి పథంలో నడుపుతున్నారు. రెడ్డి సామామాజిక వర్గానికి తగిన న్యాయంచేస్తున్న కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, యాకుబ్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి,మధుసూదన్ రె డ్డి, జ యపాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, అనిల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సి రెడ్డి, లింగారెడ్డి, సత్తిరెడ్డి, రామస్వామిరెడ్డి పాల్గొన్నారు .

## గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

**వలిగొండ (భువనగిరి) :** గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పబ్బు వీరస్వామి, జిల్లా కార్యదర్శి ఆయిలి సత్తయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 29న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కల్లు గీతను పరిశ్రమగా గుర్తించాలని, మెడికల్ బోర్డుకు సంబంధం లేకుండా పాతపద్ధతిలోనే రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యసమరయోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలన్నారు. గీత కార్మికుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలన్నారు.జిల్లా సహాయకార్యదర్శి గాజుల యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు యాదయ్య, నాయకులు సలిగంజి వీరస్వామి పోలేపాక యాదయ్య, సల్వాద్రి రవీందర్, భీమగాని వెంకటేశం, బొడిగె సుదర్శన్, కొంతం లక్ష్మయ్య, బత్తిని నాగరాజు, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న మత్స్యశాఖ జిల్లా అధికారి సుకీర్తి

**మోటకొండూర్ :** ప్రభుత్వం మత్స్యకారులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ జిల్లా అధికారిని సుకీర్తి అన్నారు. మండల పరిధిలోని చాడ గ్రామంలో మత్స్యకార్మికులకు బుధవారం అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చేప పిల్లల పంపకం చేస్తుందన్నారు. మత్స్యకారులకు ఇన్సూరెన్స్ పాలసీని పెంచిందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రవినాయక్, సంఘం అధ్యక్షుడు గుర్రాల మల్లయ్య, ఉపాధ్యక్షులు రాజబోయిన మైసయ్య, అయిలయ్య, దొంతి ముత్యాలు, గుర్రాల కృష్ణయ్య, రమేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలి




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీమాస్ నాయకులు

**రామన్నపేట (నకిరేకల్):** సామాజిక వివక్షతను పెంచుతూ రాష్ట్రప్రభుత్వం సాగిస్తున్న పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని టీమాస్ ఫోరం జిల్లా నాయకుడు బట్టు రామచంద్రయ్య, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజులు పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ సామాజిక సంఘాల ఐక్యవేదిక(టీమాస్) ఆధ్వర్యంలో సామాజికన్యాయం, సమగ్రాభివృద్ధి కొరకు నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపోరాటాలను, ప్రజా ఉద్యమాలను నిర్వీర్యం చేస్తూ నియంతపాలన సాగిస్తుందని ఆరోపించారు. దళితులకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. రాష్ట్రంలో 270 ప్రజాసంఘాలతో టీమాస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 29న భువనగిరిలో జరిగే జిల్లా ఆవిర్భావ సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీమాస్ నాయకులు మంద చంద్రయ్య, జెల్లెల పెంటయ్య, అబ్రహంకుమార్, మన్సూర్‌అలీ,కూరెళ్ల నర్సింహాచారి, బొడ్డుపల్లి వెంకటేశం, పబ్బతి లింగయ్య, సమ్మయ్య, ఆవనగంటి స్వామి, అనంతాచారి, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, గన్నెబోయిన భాస్కర్, వేముల సైదులు, వనం ఉపేందర్, కల్లూరి నాగేష్, జంపాల ఉమాపతి, బాలరాజు, కోడి పాండు, బల్గూరి అంజయ్య,సైదులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి కీసరి అరుణ



మాట్లాడుతున్న కీసరి అరుణ

**భూదాన్‌పోచంపల్లి :** చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కీసరి అరుణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐద్వా సంఘం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధితోనే సాధికారత సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. రాష్ట్ర జనాభాలో 93శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలవర్గాలలోని మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 29న భువనగిరిలోని ఎ.ఆర్ గార్డెన్‌లో జరిగే జిల్లా సభకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనాలన్నారు. ఐద్వా మండల అధ్యక్షురాలు గోశిక అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంగెం సరోజని, హైమావతి, వేముల అక్షయ, పగడాల ఉపేందర్, అనిత, ఎలగందుల లక్ష్మి, సీత లక్ష్మమ్మ, కోటమ్మ, బొమ్మ సోమక్క, లక్ష్మమమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం విఫలం

**భువనగిరిటౌన్ :** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో పూర్తిగా విఫలమైందని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రాములు విమర్శించారు. బుధవారం భువనగిరిలో ఏఐవైఎఫ్ యాదాద్రిభువనగిరి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ ప్రకటనలతోనే రాష్ట్ర ప్రభుత్వం కాలం గడుపుతుందని ఆరోపించారు. సకాలంలో నోటిఫికేషన్లు ఇవ్వక నిరుద్యోగుల ఆశలకు నీళ్లు చల్లుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మూడు సంవత్సరాలలో 52 నోటిఫికేషన్లు, 20వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ. కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థులను, యువకులకు ఉద్యోగాల పేరిట మభ్యపెట్టి కాలయాపన చేస్తుందన్నారు. అనంతరం ఏఐవైఎఫ్ యాదాద్రిభువనగిరి జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మారగోని నాగరాజు, ఉపాధ్యక్షుడిగా పేరబోయన శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రమేష్, సహాయ కార్యదర్శి పల్లపు మల్లేష్, జిల్లా కార్యావర్గ సభ్యులుగా తర్నొజు శంకర్, ఊట్కూరి శ్రీను, పాలకూరి వెంకటేష్, కార్తీక్, క్రాంతికుమార్‌లను ఎన్నుకున్నారు.

# నిబంధనలు పాటిస్తే..

# పండుగే !

## గణేశ్ మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తప్పనిసరి

మీకోసం

హుజూర్‌నగర్ రూరల్/ యాదగిరిగుట్ట (ఆలేరు), పెద్దవూర (నాగార్జునసాగర్) :



తొలిపూజలు అందుకునే ఆదిదేవుడు.. విఘ్నేశ్వరుడు. అంతటి మహిమాన్వితమైన వినాయక చవితి పండుగ రానే వచ్చింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి. దీంతో ఇప్పటికే భక్తులు ఉత్సవాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. విగ్రహ మండపాల ఏర్పాటు, పూజలు, ఊరేగింపు, నిమజ్జనం ఇలా ప్రతి సందర్భంలో చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే నిజంగా వినాయక నవరాత్రులు విజయవంతం అయినట్లే. లంబోదరుడి కృపాకటాక్షాలు మనకు లభించినట్లే. అలాంటి సంతోషాలు కలిగితేనే ప్రతి ఇంట్లో పండగ వాతావరణం వెల్లివిరుస్తుంది. ఈనేపథ్యంలో నిర్వాహకులు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలపై ప్రత్యేక కథనం..

**అప్రమత్తతే ముఖ్యం..**

వినాయక నవరాత్రోత్సవాలంటేనే సామూహిక వేడుకలు, సాయంత్రం అయిందంటే మండపాల వద్ద భక్తులు గణనాథుని దర్శనం కోసం బారులు దీరుతారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండడంతో చోరీలు జరిగే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. వీటిపై నిర్వాహకులు ఒక నిఘానేత్రం ఉంచాలి. అవసరమైతే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే మంచిది. మండపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళ పడుకుంటే విగ్రహాలకు గాని, మండపాలకు గాని ఎలాంటి నష్టం వాటిలకుండా జాగ్రత్తగా చూసుకోవచ్చు.

**ఖర్చులు తగ్గిస్తేనే మేలు..**

వినాయక చవితి వచ్చిందంటే పిల్లలు, యువతీ యువకులకు పట్టలేనంత ఉత్సాహం వస్తుంది. ఈసమయంలో నిర్వాహకులు చందాలు వసూలు చేస్తుంటారు. అయితే డిమాండ్ చేయకుండా భక్తులు ఇచ్చింది తీసుకోవడం శ్రేయస్కరం. అలంకరణకు, ఇతరత్రా అధికంగా ఖర్చు చేయడం కంటే అన్నదానాలు, పిల్లలకు విజ్ఞాన, వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం సముచితంగా ఉంటుంది.

**భక్తికే ప్రాధాన్యం..**

పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఉండే మండపాల వద్ద శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలి. కొందరు మండపాల వద్ద రోజంతా మైక్‌ల ద్వారా పాటలతో హోరెత్తిస్తుంటారు. ఇలా చేయడం వల్ల ఇతరులను ఇబ్బంది పెట్టిన వారవుతారు. సాధ్యమైనంత వరకు శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలి. భక్తిగీతాలు, భక్తి సంప్రదాయ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నవరాత్రులు, నిమజ్జన సమయంలో మద్యం తాగడం, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలు, పనులు చేయకుండా ఉండాలి.

**పకడ్బందీగా మండపాల నిర్మాణం..**

గణనాథులు కొలువుదీరేందుకు ఏర్పాటు చేసే మండపాలు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలి. నిర్మాణానికి ఉపయోగించే కర్రలు, సామగ్రి నాణ్యమైనవి వాడాలి. ఇలా చేయడం ద్వారా గాలి దుమారం వచ్చినప్పుడు పడిపోకుండా ఉంటాయి. గణేశుని ప్రతిమల వద్ద దీపాలు వెలిగిస్తుంటారు. వాటి దగ్గరలో వివిధ రకాలుగా అగ్నిని ప్రజ్వలింపజేసే సామగ్రి (వస్త్రాలు, పూలదండలు, అలంకార సామగ్రి, పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంట గ్యాస్ లాంటివి) ఉంచకూడదు. రహదారికి అడ్డంగా వినాయక మండపాలను ఏర్పాటు చేస్తే వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. వీలైనంత వరకు ఖాళీ స్థలాలలో ఏర్పాటే చేస్తే అందరికీ అనుకూలంగా ఉంటుంది. అలాగే ఖాళీ స్థలాలలో ఆయా యజమానుల అనుమతి తీసుకుని విగ్రహాలను ఏర్పాటు చేయాలి.

**విద్యుత్ ప్రమాదాలకు దూరంగా..**

చాలా మండపాల నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్లు అనధికారికంగా తీసుకుంటారు. ఇక్కడే ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతుంది. అధికారిక కనెక్షన్ అయితే విద్యుత్ సిబ్బంది వచ్చి పరిశీలించి ప్రమాదాలకు అవకాశం లేకుండా వైరింగ్ వంటివి అన్నీ సక్రమంగా ఉండే విధంగా కనెక్షన్ మంజూరు చేస్తారు. ఇది భద్రతకు భరోసా ఇస్తుంది. మండపాలను విద్యుత్ తీగల కింద ఏర్పాటు చేయవద్దు. అలాంటి పరిస్థితి ఉంటే విగ్రహాలను వాహనాల నుంచి దించేటప్పుడు, మండపంలో ప్రతిష్ఠించేటప్పుడు చుట్టుపక్కల పైభాగాల్లో పరిశీలించి చూసుకోవడం ఉత్తమం.

**ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి..**



అల్లర్లకు తావివ్వకుండా వినాయక చవితి నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి. వినాయక మండపాల ఏర్పాటుకు తప్పని సరిగా పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి తీసుకోవాలి. విద్యుత్ శాఖ అనుమతితోపాటు అగ్నిమాపక కేంద్రాల నుంచి కూడా అనుమతులు ఉండాలి. నిర్వాహకులు ఎలాంటి అసాంఘిక చర్యలకు తావివ్వకూడదు. డీజే వాడకూడదు. మైక్ పర్మిషన్ తీసుకోవాలి. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించినా.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

**- వరాల నర్సింహారెడ్డి, సీఐ, హుజూర్‌నగర్**



మదర్ డెయిరీలో పాలు పోస్తున్న రైతులు

మన ఊరు

# పాల

**● కప్రాయిపల్లిలో ప్రతి ఇంట్లో పాడి సంపద ● గ్రామంలో నాలుగు కేంద్రాల ద్వారా రోజుకు 1,2**

**● పలువురు రైతులు స్వయంగా డెయిరీ ఫాంల నిర్వహణ ● ప్రభుత్వం ప్రోత్సాహమం**

ఆత్మకూరు(ఎం)(ఆలేరు) :

కప్రాయిపల్లి గ్రామానికి పాడి పరిశ్రమే జీవనాధారం. ఒకప్పుడు గ్రామంలో పది, ఇరవై లీటర్ల చొప్పున కేంద్రాలకు పాలు పోసిన రైతులు నేడు వేల లీటర్లు ఉత్పత్తి చేసి డైయిరీ ఫాంల ఏర్పాటు స్థాయికి ఎదిగారు. ఒకప్పుడు గ్రామంలో మదర్‌డెయిరీ మాత్రమే పాల సేకరణ చేపట్టేది. ప్రస్తుతం పాల ఉత్పత్తి అధికం కావడంతో ప్రభుత్వ, ప్రైవేట్ కలిపి నాలుగు పాల సేకరణ కేంద్రాల వరకు ఉన్నాయి. మండలంలోనే అత్యధికంగా రోజుకు 30 క్యాన్ల వరకు పాల దిగుబడి ఉంటుంది. అంటే దాదాపు 1,200 లీటర్లు. గ్రామస్తులు 1998 వరకు భువనగిరి పాల శీతలీకరణ కేంద్రానికి పాలు ఎగుమతి చేశారు. 2000లో మోత్కూరులో మదర్ డెయిరీ ఏర్పాటు అయిన తర్వాత పాలశీతలీకరణ కేంద్రానికి పాలు ఎగుమతి చేస్తున్నారు.

**1969లో మొదటి పాల సేకరణ కేంద్రం ఏర్పాటు**

1969లో గ్రామంలోని పర్నె లక్ష్మీనర్సింహారెడ్డి తన ఇంట్లో పాల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 1972లో పాల కేంద్రం రిజిస్ట్రేషన్ అయింది. అప్పటి నుంచి కేంద్రం ఇంటి హించారు. 2008లో రూ. 2లక్షలతో పాల కేంద్రం భవనం నిర్మించగా అప్పటి ఎమ్మెల్యే వి. పురుషోత్తంరెడ్డి ప్రారంభి ప్రస్తుతం ఆ భవనంలోనే మదర్‌డెయిరీని నిర్వహిస్తున్నారు ప్రస్తుతం రోజుకు 200 మంది రైతులుపైగానే పాలు పోస్తు నెలకు రూ. 3 లక్షలు రైతులకు బిల్లులు చెల్లిస్తుంటారు.

**గ్రామీణ పశువుల దవాఖానా ఏర్పాటు**

గ్రామంలో పాడి పశువులు అధికంగా ఉండడంతో ఇక్కడ వైద్యశాల ముఖ్యంగా భావించి గ్రామీణ పశువైద్యశాలను త్వం ఏర్పాటు చేసింది. గ్రామంలో సుమారు 3,000ల పా వుల వరకు ఉన్నాయి. దీంతో వాటి చికిత్స నిమిత్తం గ్రామీ

# ఆమోదించారు

**• ప్రశాంతంగా కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ • నిర్మాణానికి మెజా**





కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి, పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు

చిట్యాల (నకిరేకల్) :

ప్రతిపాదిత కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి చిట్యాల, నార్కట్‌పల్లి, రామన్నపేట మండల ప్రజలు ఆమోదించారు. మెజారిటీ రైతులు, ప్రజలు ప్రాజెక్టు నిర్మాణానికి అనుకూలంగా మాట్లాడారు. సుమారు యాభై మంది తమ అభిప్రాయాలు తెలుపగా, వివిధ సంఘాలు, కులవృత్తిదారుల ఆధ్వర్యంలో లిఖిత పూర్వకంగా తమ అభిప్రాయాలను అధికారులకు అందజేశారు. చిట్యాలలో బుధవారం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా జేసీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సేకరించిన ప్రజల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వం, అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖలకు పంపించనున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భూ నిర్వాసితులకు మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాలని, వారికి ప్రభుత్వ



పల్లిలో ఓ రైతు ఇంటి ముందున్న పాడిపశువులు

**కప్రాయిపల్లి గ్రామ వివరాలు..**

| | |
|---|---|
| జనాభా | : సుమారు 2,200 |
| ఓటర్లు | : సుమారు 1,500 |
| ఇళ్లు | : 450 |
| రైతులు | : 400 మంది |
| పాడి పశువులు | : సుమారు 3,000 |
| గ్రామ విస్తీర్ణం | : 30 ఎకరాలు |
| సాగు విస్తీర్ణం | : 800 ఎకరాలు |
| ముఖ్యమైన పంటలు | : వరి, పత్తి |



షార్ప్ కట్టర్ మిషన్ ద్వారా పశువులకు పచ్చిగడ్డి దాణాను సిద్ధం చేస్తున్న రైతు

**ఆ గ్రామంలో ప్రతి ఇల్లు పాడి పంటలతో కళకళలాడుతుంటోంది. తెల్లవారుజామున, సాయంత్రాన ఏ ఇంటికెళ్లినా క్షీరధారలే కనిపిస్తుంటాయి. ఆ ఊరిలో పల్లెజనాభా కంటే పాడి పశువుల సంఖ్యే ఎక్కువగా ఉంటుంది. దీనిని బట్టి చూస్తే పాడి సంపదపై వారికి ఎంత శ్రద్ధ ఉందో ఇట్టే అర్థమవుతోంది. ఓవైపు వ్యవసాయం పనులు, మరోవైపు పాడిపరిశ్రమ నిర్వహించుకుంటూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.. ఆత్మకూర్ (ఎం) మండలం కప్రాయిపల్లి రైతులు. రోజుకు సుమారు 1200 లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తున్న ఈ గ్రామంపై ప్రత్యేక కథనం.**

# పల్లె

**200 లీటర్ల పాల సేకరణ**

**దించాలని వినతి**

మొదట సేకరణ ల్లోనే నిర్వ చారు. ంటారు. పశు ప్రభు డి పశు ణ పశు

వుల దవాఖానాను 1998లో అప్పటి హోంమంత్రి ఎ.మాధవరెడ్డి ప్రారంభించారు. గ్రామీణ పశువుల వైద్యశాల ద్వారానే ప్రస్తుతం పాడి పశువులకు చికిత్సను అందిస్తున్నారు.

### వివిధ రకాల పశుగ్రాసం సాగు

అధిక పాల ఉత్పత్తి కోసం ఇక్కడి పాడి రైతులు పలు రకాల పశుగ్రాసాలను సాగు చేస్తున్నారు. పశువులకు పశుగ్రాస సమస్య ఉత్పన్నం కాకుండా చూస్తున్నారు. అందులో భాగంగా కోన్, న్యూసర్లు, బండజొన్న, ప్యార తదితర గడ్డి విత్తనాలను సాగు చేస్తున్నారు. గడ్డి దుర్వినియోగం కాకుండా షార్ప్ కట్టర్ మిషన్ ద్వారా గడ్డిని కట్ చేసి పశువులకు దాణాగా అందజేస్తున్నారు.

## రైతులే స్వయంగా ఫాంల నిర్వహణ

ఒకప్పుడు ఒకటి రెండు పాడి పశువులతో పరిశ్రమను నిర్వహించిన రైతులు అంచెలంచెలుగా వృద్ధి చేసుకుంటూ నేడు డెయిరీ ఫాంల నిర్వహణ స్థాయికి తీసుకెళ్లారు. గ్రామంలోని రైతులు బొట్టు అబ్బయ్య, నూనెముంతల బుచ్చిరాములు, నూనెముంతల భిక్షం, తుమ్మల వెంకట్‌రెడ్డి, బొట్టు నవీన్, గాదెగాని మధు,పర్నె నర్సింహారెడ్డి తదితరులు డెయిరీ ఫాంలను నిర్వహిస్తున్నారు. గ్రామంలో పాల దిగుబడి అధికంగా ఉండడంతో మదర్ డెయిరీతో పాటు విజయ, దొడ్ల, జెర్సీ పాల సేకరణ కేంద్రాలు ఉన్నాయి. నాలుగు పాల కేంద్రాల ద్వారా రైతులు ప్రతిరోజు 30 క్యాన్లు (1200 లీటర్లు) పాలను పాలశీతలీకరణ కేంద్రాలకు ఎగుమతి చేస్తున్నారు.



పాలు పితుకుతున్న రైతు

## వెంటాడుతున్న సమస్యలు

పాడి పరిశ్రమ ఇక్కడి రైతులకు మంచి లాభాలే ఇస్తున్నప్పటికీ కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. పూర్తిగా పాడి పరిశ్రమ మీదనే ఆధారపడ్డ గ్రామానికి పాడి పశువుల కొనుగోలుకు 20 ఏళ్ల క్రితం బ్యాంకు రుణాలను మంజూరు చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు బ్యాంక్ రుణాలను ఇవ్వలేదు. అంతేగాకుండా నీళ్ల ధరతో పోల్చుకుంటే పాల ధర చాలా తక్కువగా ఉందని పాడి రైతులు వాపోతున్నారు. అంతే కాకుండా వ్యవసాయ రంగంలో భాగమైన పౌల్ట్రీ పరిశ్రమకు ఉచితంగా ఇస్తున్నట్లుగానే డెయిరీ ఫామ్‌కు కూడా ఉచితంగా కరెంట్, సబ్సిడీపై పరికరాలను ఇవ్వాలని కోరుతున్నారు.

### పాడి రైతుల సంక్షేమానికి కృషి



గ్రామంలో 1969లో పాల కేంద్రం ఏర్పాటైంది. గ్రామంలో ప్రైవేట్ డెయిరీలు ఏర్పాటు చేసినప్పటికీ రైతులు మదర్‌డెయిరీ కేంద్రంలోనే ఎక్కువగా పాలు పోస్తున్నారు. మదర్‌డెయిరీ పాడి రైతుల కోసం కాకుండా వారి కుటుంబాల సంక్షేమానికి కూడా కృషి చేస్తుంది.

**- గొలనుకొండ సోమయ్య, పాల సంఘం చైర్మన్**

### 1969లో ప్రారంభించా..



నేను 1969లో రెండు పాడి పశువులతో పరిశ్రమను స్థాపించా. ఇప్పుడు 20 పాడి పశువులతో డెయిరీ ఫారం నిర్వహిస్తునా. నీళ్ల ధరను చూసుకున్నట్లయితే పాల ధర తక్కువగా ఉంది. పాల ధర పెంచాలి.

**- ఎన్. బుచ్చిరాములు, పాడి రైతు**

### రోజుకు ఐదు లీటర్ల పాలు పోస్తా..



నాకు నాలుగు పాడి పశువులు ఉన్నాయి. రోజుకు ఐదు లీటర్ల పాలు పోస్తున్నా. నాకు 5 ఎకరాల వ్యవసాయ భూమి కూడా ఉంది. అందులోనే పశువులను మేపుతాను. మంచి ఆదాయాన్ని ఇస్తున్నాయి. ప్రైవేట్ డెయిరీలోనే పాలు పోస్తున్న .

**- అంబటి యాదగిరి, పాడి రైతు**

### ప్రభుత్వం ప్రోత్సహించాలి



పాడి పరిశ్రమ నిర్వహణ చాలా కష్టం అయినప్పటికీ మా గ్రామంలో రైతులందరూ దానిపైనే మక్కువ చూపుతున్నారు. పాడి పరిశ్రమ ఒక రకంగా మాకు చాలా సంతృప్తినిస్తుంది. కానీ మా కష్టానికి తగిన ఫలితం రావడం లేదు. పాడి పరిశ్రమను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలి.

**- బొట్టు అబ్బయ్య, పాడి రైతు**

# ..!

**ర్టీ ప్రజలు ఓకే**

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్‌జీఓ సంఘం ప్రతినిధి విజయారెడ్డి మాట్లాడుతూ తగిన నిబంధనలు పాటించకుండా ప్రాజెక్టును నిర్మిస్తున్నారని ప్రశ్నించడంతో పలువురు టీఆర్ఎస్ నాయకులు ఆయన్ని మాట్లాడకుండా అడ్డుపడ్డారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నల్లగొండ డీఎస్పీ సుధాకర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, నల్లమోతు భాస్కర్‌రావు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ పి.జవహార్, ఏఈ రాజేందర్, ఆర్డీఓ వెంకటాచారి, తహసీల్దార్ సీహెచ్.విశాలాక్షి, ఎంపీ డీఓ జి.కాంతమ్మ, ఎంపీపీ బట్టు అరుణ అయిలేష్, జెడ్పీటీసీ శేపూరి రవీందర్, ఏఎంసీ చైర్మన్ గోధుమగడ్డ పద్మ జలందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గుండెబోయిన శ్రీలక్ష్మిసైదులు, ఎంపీటీసీలు ఎద్దులపురి క్రిష్ణ, రెముడాల మల్లేష్, సింగిల్ విండో చైర్మన్లు నర్రా మోహన్‌రెడ్డి, అంతటి శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వృథా నీటిని అరికట్టవచ్చు..

**• గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ, నల్లగొండ**



ప్రతిఏటా 1500 టీఎంసీల గోదావరి నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని ఒడిసి పట్టుకోవచ్చు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద నీటిని స్థిరీకరణ చేసుకోవచ్చు. తద్వారా ఆయా ప్రాంతాల్లోని వేలాది ఎకరాలకు సాగు నీరందించవచ్చు.

## అదనంగా 55 వేల ఎకరాలకు సాగునీరు

**• వేముల వీరేశం, ఎమ్మెల్యే, నకిరేకల్**



వేలాది ఎకరాలకు సాగు నీరు అందించాలనే సంకల్పంతోనే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టు పూర్తయితే రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల్లోని 55 వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టుతో భూములు కోల్పోతున్న రైతులకు తగిన పరిహారం ఇచ్చేందుకు కృషి చేస్తాం. మెజారిటీ ప్రజలు ప్రాజెక్టుకు అనుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు.

### అపోహలు నమ్మొద్దు



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 15 గ్రామాలలో 791 ఎకరాల భూములు రైతులు కోల్పోతున్నారు. పరిహారం చెల్లింపు విషయంలో రైతులతో సంప్రదింపు చేసి తగిన న్యాయం చేస్తాం. రైతులు ఎలాంటి అపోహలు నమ్మొద్దు.

**- హైదర్‌ఖాన్, ఈడీ, కాళేశ్వరం ప్రాజెక్టు**

### మాకు న్యాయం చేయాలి



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో మాకున్న పది ఎకరాల వరి పొలంలో 7.2 ఏకరాల భూమి పోతుంది. జీవనోపాధికి ఇబ్బందిగా మారుతుంది. మేము కోల్పోయిన భూమిని మరో చోట ఇచ్చి న్యాయం చేయాలి.

**- చెర్కుపెల్లి మహేష్, నిర్వాసితుడు, గుండ్రాంపల్లి, చిట్యాల మండలం**

### అలాయిమెంట్ గందరగోళం పరుస్తుంది



మా భూములున్న చోట మూడు రకాల అలాయిమెంట్‌ను అధికారులు తయారు చేశారు. దీంతో మాకున్న భూములలో ఎక్కడి నుంచి ప్రాజెక్టు కాల్వ నిర్మాణం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. ప్రాజెక్టుపై మాకు పూర్తి వివరాలు తెలపాలి.

**- సాయిబాబు, కొమ్మాయిగూడెం, రామన్నపేట మండలం**

# నృసింహుడికి ప్రత్యేక పూజలు



ఆలయంలో గజవాహన సేవ నిర్వహిస్తున్న అర్చకులు

**యాదగిరిగుట్ట (ఆలేరు) :**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం నిత్యపూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఉత్సవమూర్తులకు ఆరాధన నిర్వహించి, పంచామృతాలతో అభిషేకించి, తులసీ దళాలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా మండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య కల్యాణం, అష్టోత్తర పూజలు వేడుకగా నిర్వహించారు. అనంతరం భక్తులు పక్కనే ఉన్న శ్రీఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్నారు. సాయంత్రం సంప్రదాయంగా సేవల ఊరేగింపు జరిగింది.

గురువారం। ఆగస్టు। 24। 2017 సాక్షి

# కేసీఆర్ పాలనను కొట్టివేయాలి







జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, గద్దర్

- అట్టడుగు వర్గాల సంక్షేమం కోసమే టీ–మాస్ ఆవిర్భావం
- టీఆర్ఎస్ మూడేళ్ల పాలనలోనే అన్ని వర్గాల ప్రజలనుంచి వ్యతిరేకత
- టీ–మాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు తమ్మినేని, గద్దర్

నల్లగొండ రూరల్ :

ప్రభుత్వం అసమగ్రంగా జారీ చేస్తున్న వివిధ రకాల నోటిఫికేషన్లను కోర్టులు కొట్టి వేస్తున్న తరహాలోనే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యమై కేసీఆర్ పాలనను కొట్టివేయాలని టీ–మాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సామాజిక, ప్రజా సంఘాల ఐక్యావేదిక ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలో నిర్వహించిన టీ –మాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సభలో వారు మాట్లాడారు. తాము నోటిఫికేషన్లు ఇచ్చినా కోర్టులు కొట్టి వేస్తున్నాయని పాలకులు విద్యార్థుల దృష్టి మళ్లించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఏర్పాటుతో లక్షల్లో ఉద్యోగాలు వస్తాయని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, స్వరాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్ విధానమే ఉండదని ప్రకటించిన సీఎం ఏ ఒక్కటి అమలు చేయకుండా తన కుటుంబంలో మాత్రం ఉద్యోగాలు ఇప్పుకున్నారని విమర్శించారు. మాటల గారడితోనే మూడేండ్ల పాలనను నెట్టుకొచ్చారని, ఫలితంగా నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న చిరుద్యోగులంతా ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. దేశ చరిత్రలోనే మూడేళ్లలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ఘనత సీఎంకే దక్కిందన్నారు. అన్ని కులాల వారి సంస్కృతి, సంప్రదాయాలను సమాన రీతిలో గౌరవించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు సామాజిక వర్గాల వాటా ఆధారంగా రాజకీయ ప్రాధాన్యతను కల్పించాలని డిమాండ్ చేశారు. టీ–మాస్ గ్రామ స్థాయిలో ఉండి పేదవాడికి కష్టం వస్తే అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ ఫలాలు అట్టడుగు వర్గాలకు అందడంలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రశ్నిస్తే కక్షపూరిత ప్రకటనలు, దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులు నిర్మిస్తుంటే కమ్యూనిస్టులు, ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం ప్రచారం చేస్తున్నాడని చట్టాలకు వ్యతిరేకంగా ప్రాజెక్టుల పేరుతో భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. ఇవ్వాల్సిన నష్ట పరిహారం ఇవ్వక ప్రాజెక్టు నిర్వాసితులను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జరిగిన ఉద్యమ తీరును, ఆత్మ బలిదానాలపై కళా ప్రదర్శన ద్వారా సభికులను గద్దర్ ఆకట్టుకున్నారు. మధ్య మధ్యలో మంటల్లో మాడి పోతిరా... మా బిడ్డల్లారా... మా భూములు మాకేనని... మా నీళ్లు మాకేనని..... మా పాలన మాకేనని.. మంటల్లో మాడిపోతిరా మా బిడ్డల్లారా.. దుక్కులు దున్నిన రైతు చేతికి బేడీలెందుకురో అన్న... మారిందల్లా టోపీలే గానీ.. రూపు మారలేదురో అన్నా..కులాలు మతా ల నిర్మాణం వారికి అందుతున్న రాజకీయ ప్రాధాన్యం, అణిచివేత విధానం, రాజ్యాంగ ఫలాలు అందడంలో వివక్షత, ప్రస్తుతం పార్టీలు మారుతున్న ఉన్నత వర్గాల నాయకుల తీరును ఎండగట్టారు. ప్రొఫెసర్ కంచి ఐలయ్య మాట్లాడుతూ పేద మహిళలను అవమానించిన వారే నేడు బతుకమ్మ పేరిట బయటికి వస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టుల ద్వారానే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. నల్లగొండ జిల్లాలో మార్పు వస్తే రాష్ట్రం అంతటా వస్తుందన్నారు. జెబి రాజు, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీలో రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. సభ ప్రారంభానికి ముందు జిల్లా సన్నాహక కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు నారి ఐలయ్య, ఆకునూరి నారాయణ, వైద్యం వెంకటేశ్వర్లు, వైద్యుల సత్యనారాయణ, అబ్రహం, పాలడుగు ప్రభావతి నాగార్జునా, నర్సింహ్మా, నాగార్జునా, దుడుకు లక్ష్మీ నారాయణ, మల్లయ్య, సుభాష్, భిక్షపతి, అనురాధ, కొండ వెంకన్న, మురళీధర్, శ్రీశైలం పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**డిండి:** ప్రజా సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 47 మంది కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆడపిల్లలంటే తక్కువ చూపుచూడొద్దని , రానున్న రోజుల్లో ఆడపిల్లల ఎదుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. సీఎం కేసీఆర్ దేవరకొండలో నూతన గిరిజన బాలికల డిగ్రీ కళాశాలను ఇటీవలే మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరకారి నాగమ్మ, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ తుమ్మల నీతు, రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ మెంబర్ అల్లాహుద్దీన్, వీఆర్ఓలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ ముఖ్య సలహాదారుడు వీరకారి రాంకిరణ్, పాల్గొన్నారు.

## మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం చెల్లించాలి



కండువాలు కప్పుతున్న చిరుమర్తి లింగయ్య

**చిట్యాల:** సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ప్రస్తుత మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని పరిహారం చెల్లించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన పలువురిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణాలకు రీడిజైనింగ్ చేస్తూ పాలకులు కోట్ల రూపాయల అక్రమాలు పాల్పడుతున్నారని ఆరోపించారు. పాలకులు మాటలతో ప్రజల్ని మభ్యపెడుతున్నారు తప్ప చేసిన అభివృద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు కంచుకోమ్మల శ్రీనువాస్, నాయకులు కంచుకోమ్మల కుమారస్వామి, గుండపల్లి లింగస్వామి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, అంతటి సత్తయ్యలతో పాలు మరికొందరు ఉన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, నాయకులు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, జడల ఆదిమల్లయ్య, కొంపెల్లి వెంకట్‌రెడ్డి, బొంతల అంజిరెడ్డి, సాగర్ల గోవర్ధన్, ఠీమల వీరేశం, మెండె సైదులు, కందాటి రమేష్‌రెడ్డి, బొబ్బల శివ శంకర్‌రెడ్డి, రెముడాల లింగస్వామి పాల్గొన్నారు.

## సంస్కృతీ సంప్రదాయాల పుట్టినిల్లు భారతదేశం



దత్తాయపల్లిని సందర్శించిన జపాన్ బృందం

**తుర్కపల్లి :** సంస్కృంతి సంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశమని జపాన్ దేశం ఫికో అధ్యక్షురాలు మసకోసగయ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి పాఠశాలను సందర్శించిన సందర్భంగా జపాన్ బృంద సభ్యులను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు డప్పు చప్పుళ్ళ, బోనాలు, బతుకమ్మలతోస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు భారత దేశానికి 22 సార్లువచ్చినట్లు తెలిపారు. ఇక్కడి పేదవిద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారతదేశంలో పుట్టిన యోగా వంటి ప్రక్రియలు మనసిక ప్రశాంతతకు ప్రపంచ దేశాలన్ని ఆచరిస్తున్నాయని అన్నారు. ఇక్కడి వేదాలు,ఉపనిషత్తులు, ఎంతో మంది మహానుభవులు పుట్టిన తపోస్థలి భారతదేశమని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు.అనంతరం జపాన్ బృంద సభ్యులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించింది. కార్యక్రమంలో సర్పంచ్ ధ్యానబోయిన సరితసత్యనారాయణ, జాపాన్ దేశస్తులు యూకియో పిజయి, సెట్సోకో,నాకనకోరిసకో,తకేయో హోండా,కవకిసా,యోకో, కోజినో పూకయా, జ్యూయిచి కొనిడా,ఎస్ఎంసీ చైర్మెన్ రమేష్,హెచ్ఎం భవాణి, వెంకటేశగౌడ్,ఎంఈవో క్రిష్ణ, మర్రెడ్డి,విజయలక్ష్మీ,వీరేశం,శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, బొందయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

## వ్యవసాయం తర్వాత ప్రధాన వృత్తి చేనేతనే



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**చౌటుప్పల్ :** వ్యవసాయం తర్వాత ప్రధాన వృత్తి చేనేతనేనని రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే వివేకానందగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘాన్ని బుధవారం వారు సందర్శించి వస్త్రాలను పరిశీలించారు. మగ్గం నేసే విధానాన్ని చూశారు. ఈ వృత్తిపై ఆధారపడి లక్షలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నారాయణపురం జెడ్పీటీసీ శివశంకర్, స్థానిక సర్పంచ్ బొంగు లావణ్య, సంఘం అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు బడుగు లక్ష్మయ్య, గుర్రం నర్సింహ్మా, బడుగు అంజయ్య, గడ్డం యాదగిరి, గోషిక అంజయ్య, నోముల రఘునాద్, గంజి వెంకటేశ్, శ్రీరాములు, ధనుంజయ్య,ప్రభాకర్, గోషిక పురుషోత్తం, రవీందర్ పాల్గొన్నారు.

## తెలంగాణను తీర్చి దిద్దడమే లక్ష్యం



మాట్లాడుతున్న మందుల సామేల్

**శాలిగౌరారం:** తెలంగాణ రాష్ట్రాన్ని ధాన్యభాండాగారంగా తీర్చిదిద్దడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ మహానగరం మినహా రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి లక్ష ఎకరాల చొప్పున రాష్ట్రంలో కోటి ఎకరాల మాగాణి లక్ష్యంగా సాగునీటి వనరుల అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందన్నారు. అందులో భాగంగానే 'మిషన్ కాకతీయ' పథకంతో ఇప్పటికే రెండు విడతల్లో చెరువుల పూడికతీత కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 19వేల చెరువుల్లో పూడికతీసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సమావేశంలో టీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర రైతుసెల్ నాయకులు చామల సుదర్శన్‌రెడ్డి, చామల వెంకటరమణారెడ్డి, బాకి వెంకటయ్య,గిరగాని యాదగిరి, జయప్రకాష్, శేఖర్, వెంకన్న పాల్గొన్నారు.

## అబద్ధాలు చెప్పడంలో సీఎం కేసీఆర్ దిట్ట

- డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు(ఎం):** అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిట్ట అని డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కల్లబొల్లి కబుర్లతో, మాయ మాటలతో కాలం వెళ్లబుచ్చుకుంటున్నట్లు అన్నారు. గోల్కొండ కోటలో ప్రతి జనవరి26, ఆగస్టు 15న జాతీయ జెండాలను ఆవిష్కరించి చేస్తున్న ప్రసంగాల సందర్భంగా ప్రజలకు ఇస్తున్న హామీలను ఏ..ఒక్కటి ఇంత వరకు నెరవేర్చిన దాఖలాలు లేవని విమర్శించారు. ఆర్టీసీలో 3950 ఉద్యోగాలను భర్తీ చేసామని ముఖ్యమంత్రి చెబుతుండగా, యజమాన్యం మాత్రం అందుకు భిన్నంగా చెప్పుతుండటమే ఒక ఉదాహరణ అని అన్నారు. రాష్ట్రంలో ఒక కులానికి, కులానికి మధ్య కుల చిచ్చులు పెడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి, జెన్నాయికోడె నాగేష్, కట్టకోల హన్మంతు గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, యలగందుల మహేష్ పాల్గొన్నారు.

# కిట్టు.. హిట్టు..!


వనపర్తి నుంచి సిలివేరు యాదగిరి:

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రారంభించిన అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకం సత్ఫలితాలను ఇస్తున్నది. ఎన్నడూ ప్రభుత్వ ఆస్పత్రి గడప తొక్కని వారు కూడా ఈ పథకం ప్రవేశపెడుతున్నారని తెలిసినప్పటి నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి రావడం మొదలుపెట్టారు. ఫలితంగా ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రసవాల సంఖ్య పెరిగింది.


> ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6.28 లక్షల ప్రసవాలు జరుగుతున్నాయి.

> మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

**రాష్ట్ర వ్యాప్తంగా అమ్మఒడి.. కేసీఆర్ కిట్టుకు స్పందన**




జూన్ 2 నుంచి ఆగస్టు 16 వరకు అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు వల్ల లబ్ధి పొందిన వారు.
తొమ్మిది కొత్త జిల్లాల్లో పథకం తీరు



| | పరీక్షలు చేయించుకున్న గర్భిణులు | మొత్తం ప్రసవాలు | అమ్మఒడి, కేసీఆర్ కిట్టు లబ్ధిదారులు |
|---|---|---|---|
| ఆదిలాబాద్ | 1,582 | 1,121 | 1,010 |
| కరీంనగర్ | 831 | 952 | 873 |
| ఖమ్మం | 1,489 | 1,251 | 1,193 |
| మహబూబ్‌నగర్ | 3,031 | 2,251 | 1,909 |
| మెదక్ | 1,564 | 817 | 769 |
| నల్లగొండ | 1,929 | 1,335 | 1237 |
| నిజామాబాద్ | 4,365 | 1,990 | 1,800 |
| రంగారెడ్డి | 3,744 | 1,158 | 1,045 |
| వరంగల్ అర్బన్ | 1,918 | 2,839 | 2,806 |

ఆరు నెలల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో 22 నుంచి 33 శాతం జరిగిన ప్రసవాలు ప్రస్తుతం 41 నుంచి 45 శాతానికి చేరుకున్నాయి.

జనవరి 2017లో 33 శాతం, ఫిబ్రవరిలో 30 శాతం, మార్చిలో 35 శాతం, ఏప్రిల్‌లో 39 శాతం, మేలో 40 శాతం ప్రసవాలు జరిగాయి.

ఇక జూన్‌లో 41 శాతం, జులైలో 42 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయి.

## నాలుగు విడతలుగా నగదు..

*గర్భవతిగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేసుకుని పరీక్షలు చేయించుకుని ఐఎఫ్‌ఏ మాత్రలు, టీబీ ఇంజక్షన్ తీసుకున్నప్పుడు మొదటి విడతగా రూ.3 వేలు అకౌంట్‌లో జమ చేస్తారు.*


- *రెండో విడత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కాన్పు జరిగి బిడ్డకు బీసీజీ, ఓపీవీ, హెపటైటిస్ బీ వ్యాక్సిన్ ఇప్పించినప్పుడు ఆడ శిశువైతే రూ.5 వేలు, మగ శిశువైతే రూ.4 వేలు నగదుతోపాటు 15 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్టు అందజేస్తున్నారు.*
- *బిడ్డకు ఓపీవీ 1, 2, 3, ఐపీబీ 1,2 డోస్ ఇప్పించి పెంటావాలెంట్ 1, 2, 3 డోస్‌లు మూడున్నర నెలలలోపు ఇప్పించినప్పుడు మూడో విడతగా రూ.2 వేలు ఇస్తారు.*
- *నాలుగో విడతగా బిడ్డకు 9 నెలలు నిండాక మీజిల్స్, విటమిన్ ఏ, జేఈ1 డోస్ వ్యాక్సిన్లు ఇప్పించాక రూ.3 వేలు అందజేయనున్నారు.*

**అమ్మఒడి, కేసీఆర్ కిట్టుకు ఆదరణ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు**

మార్చి నెలలో వెల్లడించిన రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే 2017 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రుల్లో 74.9 శాతం సిజేరియన్లతో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కలిపి 58 శాతం సిజేరియన్లు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40.6 శాతం కాన్పులు సిజేరియన్లు జరుగుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. అనవసర సిజేరియన్లను తగ్గించాలంటే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించి అమ్మ ఒడి, కేసీఆర్ కిట్టు పథకాన్ని ప్రవేశపెట్టింది. గర్భంతో ఉన్నప్పుడు, బిడ్డకు పాలిస్తున్నప్పుడు తల్లి పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు జరిగే విధంగా ప్రోత్సహించాలని తల్లి బిడ్డ ఆరోగ్యం, సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు బిడ్డకు ఇప్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.



వనపర్తి జిల్లా ఆస్పత్రిలో ప్రసవానంతరం చికిత్స పొందుతున్న బాలింతలు




# జీఎస్టీలోకి మారలేదా?

- నమోదైన వ్యాపారులు : 1,95,411
- ఇంకా మారాల్సింది: 5, 639
- అక్టోబర్1లోగా మారాలంటున్న అధికారులు
- చర్యలకు సిద్ధమంటున్న అధికారులు




వరంగల్ రూరల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు:

ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి తీసుకొచ్చిన వస్తు సేవల పన్ను (జీఎస్టీటీ) అమలుపై వ్యాపారులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. గతంలో వ్యాట్ (విలువ ఆధారిత పన్ను), టీవోటీ (టర్నోవర్ ట్యాక్స్), సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్‌లు ప్రభుత్వాలు పన్నులు వసులు చేసేది. ఈ పన్నులన్నీ రద్దు చేసి వస్తు సేవ పన్ను(జీఎస్టీ)ని అమలులోకి తీసుకొచ్చింది. ఈ పన్ను విధానాన్ని ఐదు స్లాబ్‌లుగా విభజించారు. 5, 8, 12, 28, 40 శాతం విభాగాలుగా చేశారు. జీఎస్టీ విధానంతో వ్యాపారాల్లో మార్పులు వస్తున్నాయి. ప్రతి డీలర్ ఆన్‌లైన్‌లో అన్నీ నమోదు చేయాల్సి ఉంటుంది. వ్యాపారంలో పారదర్శకత పెరుగుతుంది. జీఎస్టీ అమలుతో జీరో దందాకు చెక్ పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఆదాయం పెరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రధాన ఆదాయ వనరుగా వాణిజ్య పన్నుల శాఖ నిలుస్తోంది.


### 2,18 లక్షల మందికి ఐడీలు..

వ్యాట్, టీఓటీ వ్యాపారులు జీఎస్టీగా మారేందుకు ఐడీలను జారీ చేశారు. రాష్ట్రం మొత్తం నమోదైఉన్న వ్యాపారులు 2,18,567 ఉండగా అందులో 2,12,928 మంది వ్యాపారులకు ఐడీలు జారీ చేశారు. ఇక 1,95,411 మంది వ్యాపారులు జీఎస్టీలోకి మారారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,639 వ్యాపారులు జీఎస్టీలోకి మారాల్సి ఉంది.

### అక్టోబర్1లోగా మారాల్సిందే..

జీఎస్టీలోకి మారని వ్యాపారులపై చర్యలు తప్పేలా లేవు. జూలై 1 నుంచి 90 రోజుల గడువును వాణిజ్య పన్నుల శాఖ అధికారులు విధించారు. జీఎస్టీ పరిధిలోకి వచ్చే వ్యాపారులు అందరూ అక్టోబర్ 1లోగా మారాల్సి ఉంది. జీఎస్టీలోకి మారకుండానే వ్యాపారాలు చేస్తున్న వారిపై సుమోటోగా పన్ను విధించి చర్యలు తీసుకోనున్నారు.

| డివిజన్ | మొత్తం డీలర్లు | ఐడీలు జారీ | జీఎస్‌టీగా మారిన డీలర్లు |
|---|---|---|---|
| అబిడ్స్ | 12,016 | 11,524 | 10,549 |
| ఆదిలాబాద్ | 9,660 | 9,567 | 9,048 |
| బేగంపేట | 10,278 | 10,132 | 9,433 |
| చార్మినార్ | 16,766 | 16,282 | 15,311 |
| హైదరాబాద్ రూరల్ | 29,241 | 28,129 | 25,637 |
| కరీంనగర్ | 15,704 | 15,402 | 14,363 |
| నల్లగొండ | 18,798 | 18,530 | 17,533 |
| నిజామాబాద్ | 17,367 | 16,766 | 15,515 |
| పంజగుట్ట | 13,647 | 13,332 | 12,078 |
| సరూర్‌నగర్ | 29,039 | 28,550 | 25,695 |
| సికింద్రాబాద్ | 18,290 | 17,932 | 16,096 |
| వరంగల్ | 27,761 | 26,782 | 24,153 |
| మొత్తం | 2,18,567 | 2,12,928 | 1,95,411 |



## సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

**బొమ్మలరామారం :** ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులు సబ్సిడీ రుణాల కోసం సెప్టెంబర్ 15లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు మీ సేవ ద్వారా పొందిన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు రవాణ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారు బ్యాడ్జ్ నంబరుతో కూడిన లైసెన్స్ పత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

## టీ మాస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

**భువనగిరిటౌన్ :** ఈ నెల 29న జరగనున్న టీ మాస్ ఫోరం ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు దాసరి పాండు పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో టీ మాస్ ఫోరం ఆవిర్భావ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. టీమాస్ ఆవిర్భావ మహాసభను అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అనురాధ,మాయకృష్ణ, నర్సింహ, అన్నంపట్ల క్రిష్ణ, ఎల్లయ్యలు పాల్గొన్నారు.

## బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో

తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆవిర్భావ సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు పిలుపునిచ్చారు. బుధవారం రహదారి బంగ్లాలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మ, రేష్మా, కల్యాణ్, వినోద, నాగరాజు, మధు, ప్రభాకర్, హరిరాజులు పాల్గొన్నారు.

**బొమ్మలరామారం :** ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల హామీలు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మంగ నర్సింహులు అన్నారు. ఈ నెల 29న భువనగిరిలో నిర్వహించనున్న టీ మాస్ ఫోరం జిల్లా ఆవిర్భావ సభ వాల్ పోస్టర్‌ను బుధవారం విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కుమార్, సుర్వీ వెంకటేష్ గౌడ్, శ్రీశైలం, లక్ష్మయ్య, చంద్రయ్య, నర్సింహ పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

**బొమ్మలరామారం :** మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన దండు తిరుమలయ్య రోడ్డు ప్రమాదంలో మంగళవారం మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని బుధవారం బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతిరి శ్రీధర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ఐదు వేలు ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట రంగా రామాగౌడ్, రాగుల బల్‌రాం ఉన్నారు.

## ధర్నాను జయప్రదం చేయాలి

**భువనగిరిటౌన్ :** సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఎస్‌టీఈఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నరేంద్రస్వామి, టీటీయూ (తెలంగాణ టీచర్ యూనియన్) జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావులు పిలుపునిచ్చారు. బుధవారం భువనగిరిలో మహాధర్నాకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంజయన్‌కుమార్, కృష్ణమూర్తి, యాదయ్య, ఖలీమొద్దీన్ సైదులు, మలేశం, లింగయ్య, వెంకట్‌రెడ్డి, నగేందర్, క్రాంతి, బాలకృష్ణ, బాలరాజు, రాజు, మారయ్య, సరిత, యాదయ్యలు పాల్గొన్నారు.



## చెత్త సేకరణ బండ్ల పంపిణీ



**భువనగిరిటౌన్ :** ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, మున్సిపల్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని చెత్త సేకరణ కోసం పారిశుద్ధ్య కార్మికులకు 60 చెత్త సేకరణ తోపుడు బండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త రహిత పట్టణంగా మార్చడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం అన్నారు.కార్యక్రమంలో శానిటరీ ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్ దోసపాటి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

**భువనగిరిటౌన్ :** ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని న్యూలిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ వెల్దురి రఘునాథ్, సతీష సల్మా సిద్ధిఖా, ప్రమోదితలు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** హరితహారంలో భాగంగా నాటిన ప్రతిమొక్కను సంరక్షించాలని పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్, సర్పంచ్ తడక లతావెంకటేశం అన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కల రక్షణకు 100 ట్రీగార్డ్స్‌ను బహూకరించారు. పద్మశాలి సభావేదిక వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో తడక వెంకటేశం, ఉపసర్పంచ్ ఎన్నం శివకుమార్, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్, డైరెక్టర్లు బోగ విజయ్‌కుమార్, కర్నాటి పాండు, మధు, రఘు, మేనేజర్ రాంబాబు, నర్సింహ పాల్గొన్నారు.



ట్రీగార్డ్ ఏర్పాటు చేస్తున్న సర్పంచ్ లతావెంకటేశం

## గంధమల్ల భూ నిర్వాసితులను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

**తుర్కపల్లి :** గంధమల్ల భూ నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో భూ నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గంధమల్ల గ్రామం ముంపుకు గురువుతున్న భూ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో హామీ ఇవ్వాలన్నారు. అనంతరం 100 శాతం హరితహార లక్ష్యాన్ని పూర్తి చేసిన తిర్మాలాపూర్ సర్పంచ్ ఐనాల చైతన్యను, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ హుస్సేన్‌ను, ఇసి రాజశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ కాలే సుమలతను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉమారాణినవీన్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కొండం రఘురాములు, అరుణభాస్కర్, తలారిశ్రీనివాస్, బద్దూనాయక్, రాజయ్య, ధారవత్ హరినాయక్, తహసీల్దార్ నాగలక్ష్మి, ఎంపీడీఓ జలంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీలో పలువురి చేరిక



కండువా కప్పి ఆహ్వానిస్తున్న శ్రీధర్‌రెడ్డి

**తుర్కపల్లి :** మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతిరి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షుడు యాటపెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు భానోత్ చత్రునాయక్, రంగరామగౌడ్, బోల్లు నర్సింహయాదవ్, నరేందర్,ఆ కుల శ్రీనివాస్, ఆకుల సైదులు తదితరులు పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలో శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్ చారి, శ్రీనివాస్, శ్రీశైలం, శ్రీనివాస్, నవీన్‌కుమార్, శ్రీరాములు, బాలక్రిష్ణ, నరేందర్, శ్రీకాంత్, నవీన్, రాహుల్, లక్ష్మన్‌ఉన్నారు.

### • నూతన కమిటీ ఎన్నిక

**భువనగిరిఅర్బన్ :** తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం మండల నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా వి. బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాంచందర్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. పద్మారావు, అయిలయ్య, బి. స్వప్న, ఎల్లేష్, సహాయ కార్యదర్శులుగా సంజీవ, రాణి, రేణుక, కార్యవర్గ సభ్యులుగా చంద్రయ్య, అంజనేయులు, స్వామి ఎన్నికయారు.

### • ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ

**తుర్కపల్లి :** ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్ పై అంగన్‌వాడీ సూపర్ వైజర్ సూరబాయి పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై బుధవారం ఏసీపీ మోహన్‌రెడ్డి తుర్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ నాగలక్ష్మి,ఎంపీడీఓ జలంధర్‌రెడ్డి కలిసి విచారించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## Zone Guide

### నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**భువనగిరిఅర్బన్ :** మండలంలోని బస్వాపురం, రాయగిరితో పాటు పలు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యటించనున్నట్లు టీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు బీరుమల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### నేడు మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

**భువనగిరిటౌన్ :** వినాయక చవితి పండుగ పురస్కరించుకుని హెచ్‌ఎండీఏ వారి సహకారంతో భువనగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఉదయం 11.30లకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌ఎండీఏ సహకారంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2 వేల మట్టి ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మట్టి ప్రతిమలను పంపణీ కార్యక్రమానికిఎమ్మెల్యే, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ హాజరవుతారని తెలిపారు.

### అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కమిటీ ఎన్నిక

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని భీమనపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు నూతన కార్యవర్గాన్ని బుధవారం గౌరవ అధ్యక్షుడు, సర్పంచ్ యాట కైలాసం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గూని బుచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా గూని మల్లేశ్, తిమ్మగళ రవి, ప్రధానకార్యదర్శిగా ప్రతాప్, సహాయ కార్యదర్శులుగా మీసాల కిష్టయ్య, చెర్కు రాములు, కార్యదర్శులుగావెంకటేశ్, ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా బుచ్చయ్య, కుమార్, రాజు, శంకరయ్య, పెంటయ్య, నర్సింహ, రమేశ్, భూపాల్, లింగస్వామి, ఎల్లయ్య, దశరథ, పెంటయ్య, నగేశ్, కుమార్, చంద్రయ్య, రమేశ్, మహేశ్, లింగస్వామి ఎన్నికయ్యారు.

### గీతసెల్ జిల్లా కో కన్వీనర్‌గా ఆనంద్

**వలిగొండ :** బీజేపీ గీతా సెల్ జిల్లా కో కన్వీనర్‌గా మండలంలోని లింగరాజుపల్లికి చెందిన బొడిగె ఆనంద్‌ను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య, జిల్లా కన్వీనర్ దంతూరి యాదయ్య, కోశాధికారి బత్తుల జంగయ్య, మండలపార్టీ అధ్యక్షుడు రాచకొండ కృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్వ్యూ



నరేందర్ రెడ్డి
అంశం : శ్మశానవాటికలు
ఎంపీడీఓ, భూదాన్‌పోచంపల్లి



**భూదాన్‌పోచంపల్లి :**

**ప్రశ్న :** మండలానికి ఎన్ని శ్మశాన వాటికలు మంజూరయ్యాయి?

**జవాబు:** ప్రభుత్వం ఇటీవల మండలానికి 9 శ్మశానవాటికలు మంజూరు చేసింది.

**ప్రశ్న :** శ్మశానవాటికలు మండలంలో ఏయే గ్రామాలకు మంజూరయ్యాయి?

**జవాబు:** పోచంపల్లితో పాటు మండలంలోని ముక్తాపూర్, జూలూరు, జిబ్లక్‌పల్లి, కప్రాయిపల్లి, పెద్దరావులపల్లి, భీమనపల్లి, కనుముకులకు శ్మశానవాటికలు మంజూరయ్యాయి.

**ప్రశ్న:** శ్మశానవాటికలకు ఎన్ని నిధులు మంజూరు అయ్యాయి?

**జవాబు :** ఒక్కో శ్మశానవాటికకు ఎన్ఆర్‌జీఎస్ కింద రూ. 10 లక్షలు మంజూరయ్యాయి.

సాక్షి
గురువారం | ఆగస్టు | 24 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ GATE/GPAT/AP PGECET Admissions 2017-18 at APSCHE
→ NABARD: Officer in Grade A & B Online Exam (Main) Call Letter
→ 139 Trade & Technician Apprentices at ISRO Propulsion Complex

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం



Sakshi Vidya Online Edition www..sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

# ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంతో ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళల్లో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు


### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 1 | 3) 2 | 4) 4 | 5) 1 |
| 6) 2 | 7) 4 | 8) 2 | 9) 3 | 10) 2 |
| 11) 4 | 12) 3 | 13) 1 | 14) 3 | 15) 2 |
| 16) 4 | 17) 4 | 18) 2 | 19) 1 | 20) 1 |
| 21) 4 | 22) 1 | 23) 2 | 24) 3 | 25) 1 |
| 26) 4 | 27) 3 | 28) 1 | 29) 2 | 30) 4 |
| 31) 2 | 32) 2 | 33) 1 | 34) 3 | 35) 3 |
| 36) 1 | 37) 2 | 38) 2 | 39) 2 | 40) 4 |
| 41) 2 | 42) 4 | 43) 4 | 44) 1 | 45) 3 |
| 46) 4 | 47) 4 | 48) 3 | 49) 2 | 50) 4 |
| 51) 3 | 52) 1 | 53) 3 | 54) 2 | |

# What is the profession of W?



K.M. Jaya Rao
*Subject Expert, Hyderabad.*




## Model Questions

***Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.***

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

**i)** P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

**ii)** Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

**iii)** One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

**iv)** R is neither a Choreographer nor an Auditor.

**1.** Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

**2.** What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

**3.** One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

**4.** Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

**5.** Which of the following is correctly matched?

| Person | Instrument | Profession |
|---|---|---|
| 1) R | Guitar | Professor |
| 2) S | Sitar | Doctor |
| 3) T | Trumpet | Author |
| 4) U | Saxophone | Choreographer |

5) None of these

**6.** Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

***Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.***

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

**7.** Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

**8.** If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

**9.** Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

**10.** Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

**11.** In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

**12.** In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

***Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.***

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers. Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

**13.** Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

**14.** What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

**15.** How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

***Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.***

| Letters | P | M | R | E | T | A | H | I | N | J | U | B | K | O |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Digits/ Symbols | 2 | 9 | % | 1 | # | 8 | 6 | @ | 3 | © | 7 | 4 | $ | 5 |

***Conditions:***

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

**16.** EPHABL
1) δ82648δ 2) δ24688δ
3) δ26488δ 4) δ28648δ
5) δ26848δ

**17.** JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

**18.** BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

**19.** ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

**20.** MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

***Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:***

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

**21.** On which day was Yasir born? (His date of birth is February 29)
**I.** He was born between year 2005 and 2011
**II.** He will complete 4 years on February 29, 2012

**22.** Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
**I.** Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
**II.** Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

***Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.***

**23.** Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

**24.** In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

**25.** Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

## *Key with Explanations*

***(1-6):***

| | | |
|---|---|---|
| P | Auditor | Tabla |
| Q | Lawyer | Violin |
| R | Professor | Sitar |
| S | Doctor | Guitar |
| T | Choreographer | Trumpet |
| U | Author | Saxophone |
| V | Teacher | Harmonium |
| W | Engineer | Flute |


**1) 2 2) 3 3) 1**
**4) 2 5) 5 6) 4**

***(7-12):***

| | | | | |
|---|---|---|---|---|
| T | V | U | S | R |
| ↑ | ↑ | ↑ | ↑ | ↑ |
| M | O | P | Q | N |

**7) 4 8) 5 9) 4**
**10) 2 11) 2 12) 2**

***(13-15):***




**13) 1 14) 3 15) 2 16) 5**
**17) 4 18) 3 19) 2 20) 1**

***(21-22):***

**21) 3;** Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


**22) 1;** Only I follows.


**23) 5;** None of the expression follows.

**24) 2;** P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.


**25) 4;** V>W≥X > Z. Hence, V > Z

## కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






## కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

# నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగవచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకోవచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

## మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది





## రంగులు వేయండి



## దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



# పాడితో మహిళల ఆర్థికాభివృద్ధి

- ప్రతికూలీ బ్యాంక్ అకౌంట్ తీయాలి
- డీఆర్‌డీఏ వెంకట్రావ్


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ వెంకట్రావ్

యాదగిరిగుట్ట (ఆలేరు) :

మహిళల జీవన ప్రమాణాలు మెరుగు పర్చడానికి స్వయం ఉపాధి మార్గంగా పాడితో ప్రగతి అనే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని డీఆర్‌డీఏ వెంకట్రావ్ తెలిపారు. యాదగిరిగుట్టలో బుధవారం జరిగిన జాయింట్ మండల లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలను అభివృద్ధి పర్చడానికి స్త్రీ నిధి ద్వారా ఒకొక్క మండలానికి రూ.50 వేల రుణం ఇస్తామని చెప్పారు. స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా ఆవు లేదా గేదెను యూనిట్‌గా తీసుకొని పాడితో ప్రగతి కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు. దీంతో వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో అధికంగా పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రస్తుతం జిల్లాలో 5.5లక్షల లీటర్లతో పాల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు రూ.27.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ నెల చివర్లో పక్క ప్లానింగ్‌తో ప్రారంభోత్సవం చేసుకొని మూడు నెలల్లో 5,600 గేదెలు లేదా ఆవులను కొనుగోలు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మహిళలకు ఎక్కువగా స్వయం ఉపాధి రంగంలో వాళ్ల కాళ్లమీద వారు నిలబడే విధంగా మార్గం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి కూలీలు బ్యాంకు ఖాతాలు తెరవాలని కోరారు. జిల్లాలో 334 గ్రామపంచాయతీలు ఉండగా ఇందులో 153 పంచాయతీల్లో నమోదు కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఇందులో 3 లక్షల 32 వేల లక్ష్యాన్ని పెట్టుకున్నామని, కానీ 19,453 మాత్రమే కన్సల్ట్ తీసుకున్నామన్నారు. పథకానికి దరఖాస్తు చివరి తేదీ నవంబర్ 28వరకు ఉంటుందని చెప్పారు. జనవరి 2018 నుంచి బ్యాంక్ అకౌంట్ ద్వారానే పొందుతారని తెలిపారు. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి హరినాథ్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో రూ. 5.52 కోట్లు టార్గెట్‌గా పెట్టుకున్నామని వెల్లడించారు. ఇప్పటికే 60 శాతానికి పైగానే రుణాలు ఇచ్చామని బ్యాంకర్లు చెబుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, అడిషన్ పీడీ సురేష్‌చంద్రారెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి సత్యనారాయణ, గిరిజన సంక్షేమాధికారి మంగ్తానాయక్, ఏపీడీ శ్యామల, ఏడీఏ సంధ్యారాణి, ఎంపీడీఓలు మంగళంపల్లి సాంబశివరావు, రేవతమ్మ, మండల వ్యవసాయాధికారి రాజేష్‌కుమార్, శ్రీప్రియా, బ్యాంక్ అధికారులు కరుణాకర్, శ్రీధర్‌గోపి ఉన్నారు.

## బిందు సేద్యాన్ని ప్రోత్సహించాలి : కలెక్టర్


మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

సాక్షి, యాదాద్రి : పండ్ల తోటల పెంపకం, బిందు, తుంపర సేద్యంపై ఎస్సీ, ఎస్టీ రైతులతో పాటు చిన్న, సన్న కారుల రైతులను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అనితారామచంద్రన్ సూచించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం ఉద్యానవన శాఖ అధికారులు, బిందు, తుంపర సేద్యానికి సంబంధించి ఎంఐ కంపెనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉపాధిహామీ పథకం, హార్టికల్చర్ అనుసంధానమై కూడా 1,200 ఎకరాల్లో పందిరి కూరగాయల సాగు, 2 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగు లక్ష్యాన్ని సాధించలేకపోయామని అసంతృప్తి వ్యక్తం చేశారు. రెండు వేల ఎకరాలకు గాను ఇప్పటి వరకు కేవలం 50ఎకరాల్లో మాత్రమే పండ్ల తోటల సాగు జరిగిందన్నారు. ఉద్యానవన సాగులో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సెప్టెంబర్ నెలాఖరులోగా లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అలాగే జిల్లాలో నిర్దేశించిన 250 హెక్టార్లలో క్రాప్ కాలనీలను రూపొందించాలని, ఇందుకు ఎంపిక చేసిన గ్రామాల్లో కనీసం 80 శాతానికి పైగా కూరగాయల సాగు ఉండేలా చూడాలని కోరారు. జిల్లాలో ప్రతిరోజూ బిందు, తుంపర సేద్యం పనుల వివరాలను ఎంఐ కంపెనీలు తమకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించాలన్నారు. పనుల్లో ప్రగతి లేని కంపెనీలను బ్లాక్ లిస్టులో పెడుతామన్నారు. కంపెనీల ప్రతినిధులు రైతులకు అందుబాటులో ఉండి లక్ష్యాన్ని సాధించే విధంగా చూడాలని పేర్కొన్నారు. రైతులకు అవగాహన కల్పించి తుంపర సేద్యాన్ని పెంచేలా అధికారులు చూడాలన్నారు. ఈసమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, డీఆర్‌డీఏ, అదనపు పీడీ తదితరులు పాల్గొన్నారు.

## సీడీపీఓలకు మెమోలు

సాక్షి ఎఫెక్ట్..

సాక్షి, యాదాద్రి : జిల్లా పరిధిలోని సీడీపీఓలకు మెమోలు జారీ చేశారు. అసంపూర్ణ భోజనం శీర్షికతో ఈనెల 22న అంగన్‌వాడీ కేంద్రాలపై సాక్షి మినీలో వచ్చిన వార్త కథనానికి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద స్పందించారు. విద్యార్థుల గైర్హాజరు, పౌష్టికాహారం పంపిణీలో మెనూ పాటించకపోవడం వంటి విషయాలపై సీడీపీఓలకు మెమోలు జారీ చేశారు. భువనగిరి, ఆలేరు, రామన్నపేట, మోత్కూర్ సీడీపీఓలు వెంటనే అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి ఆరోగ్య లక్ష్మి, పౌష్టికాహార పంపిణీ సక్రమంగా అమలయ్యేలా చూడాలని ఆదేశించారు.

## ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై పోరాటాలు

- చెరుపల్లి సీతారాములు

భువనగిరిఅర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం మండలంలోని చీమల కొండూరులో ఆ పార్టీ మండల సభ్యులు, శాఖ కార్యదర్శులకు శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసినట్లు చెప్పారు. పేదలకు ఇచ్చే రాయితీలను, సబ్సిడీలను తొలగించి సంపన్న వర్గాలకు ఇస్తున్నట్లు చెప్పారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని విస్మరించిందని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యుడు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, ఎల్లయ్య, జహంగీర్, అంజిరెడ్డి, గునుగుంట్ల శ్రీనివాస్, కృష్ణ, రాములు ఉన్నారు.

## గో గ్రీన్‌గణేశ ఉద్యమానికి నడుం బిగిద్దాం

- మట్టి వినాయకులతో పర్యావరణానికి మేలు
- సినీ హాస్యనటుడు కిషోర్‌దాస్


విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కిషోర్‌దాస్

యాదగిరిగుట్ట (ఆలేరు) : పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి మట్టి గణేశులను ప్రతిష్ఠించుకోవాలని సినీ హాస్యనటుడు కిషోర్‌దాస్ పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్వీఎన్ మాంటిస్సోరీ హైస్కూల్‌లో గో గ్రీన్ గణేశ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధి నుంచి ఉద్యమానికి శ్రీకారం చుట్టామని, ఇందులో ప్రతి వ్యక్తి భాగస్వామి కావాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని, హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన కోసం రూ.కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి సందర్భాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన వినాయక విగ్రహాలను సాగర్‌లో నిమజ్జనం చేయడంతో సాగర్ జలాలు కలుషితమవుతాయని పేర్కొన్నారు. విద్యార్థులంతా తమ తల్లిదండ్రులతో మట్టి విగ్రహాల ఆవశ్యకతపై ప్రచారం చేయించాలని సూచించారు. అనంతరం మట్టి గణపతికే పూజలు చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ఎస్వీఎన్ అకాడమిక్ ఇన్‌చార్జి తాహెర్, తేజ, నరేష్, యూసూఫ్, శ్రీనివాస్, గీత, శ్యామల, చంద్రశేఖర్, సంపత్, అజయ్ పాల్గొన్నారు.

## ఖిలాపై భారత 'పర్యాటక' ప్రతినిధులు


ఖిలాను సందర్శించి వస్తున్న ప్రతినిధుల బృందం

భువనగిరి :

భారత పర్యాటక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 29 రాష్ట్రాలకు చెందిన 29మంది ప్రతినిధులు బుధవారం యాదాద్రి భువనగిరి ఖిలాను సందర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం పర్యాటక రంగంలో చేస్తున్న అభివృద్ధి పనులను అధ్యయనంలో చేయడంలో భాగంగా ఐదురోజుల శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్రానికి వచ్చారు. ఇందులో నాలుగు రోజుల శిక్షణ తరగతుల అనంతరం మిగిలిన ఒక్కరోజు ప్రాజెక్టులో భాగంగా భువనగిరి ఖిలాను సందర్శించారు. ట్రైబల్ మ్యూజియం క్యూరేటర్, చరిత్రకారుడు దేవనపల్లి సత్యనారాయణ ప్రతినిధులకు ఖిలాపై పలు ప్రదేశాలను వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో ఉన్న చిన్న పర్యాటక ప్రాంతాన్ని సైతం ప్రపంచ వారసత్వ సంపదగా ప్రకటించారని, భువనగిరిలో ఉన్న ఏకశిలపై ఉన్న కోటను మాత్రం వారసత్వ సంపదగా ప్రకటించకపోవడానికి గల పరిస్థితులను పరిశీలించామన్నారు. భువనగిరి ఖిలాతోపాటు యాదాద్రిలో జరుగుతున్న పనులను పరిశీలించినట్లు తెలిపారు.

## మధ్యప్రదేశ్‌కు జిల్లా బృందం

మోత్కూరు (తుంగతుర్తి) : మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూపాల్ సీవోర్ జిల్లాలోని అవిలిగాడ్, గోంగార్‌వాలా గ్రామాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా జీవవైవిధ్య యాజమాన్య కమిటీ (20 మంది సభ్యుల బృందం) బుధవారం సందర్శించింది. జీవవైవిధ్య యాజమాన్య కమిటీ చేస్తున్న కార్యక్రమాలను, పర్యావరణ పరిరక్షణ, ఔషధ మొక్కల పెంపకం గురించి తెలుసుకున్నారు. నర్మద సేవా మిషన్ నర్మదానది పరిరక్షణకు తీసుకున్న చర్యలను, 3.5 కోట్ల మొక్కలను నదికి ఇరువైపులా నాటిస్తున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఐనోతినడక్ గ్రామంలో ఔషధ మొక్కల ఉపయోగాలను, పెంపకాల తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీవవైవిధ్య కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సాయిలు, జిల్లా కోఆర్డినేటర్ శ్రవణ్‌కుమార్, రఘునందన్, మోత్కూరు మండలంలోని అనాజిపురం సర్పంచ్ నిమ్మల వెంకటేశ్వర్లు, దాచారం సర్పంచ్ కడమంచి వస్తాద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మేధావులఫోరం జిల్లాకమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : మేధావుల ఫోరం యాదాద్రిభువనగిరి జిల్లా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించగా బుధవారం ఆ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా బర్ల పోచయ్య, కో కన్వీనర్‌గా దాసి శంకర్, సభ్యులుగా గొట్టిపాముల బాబూరావు, రచ్చ యాదగిరి, నర్సింహ, చింతకింది కృష్ణ, సిద్దేశ్వర్, గోవర్ధన్, బాల్‌రాజ్, నర్సింహ, ఇస్మాయిల్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ జిల్లాలో మేధావుల ఐక్యతకు, సమస్యల పరిష్కారానికి పని చేస్తాన్నారు. ఈ నెల 29న జరిగే టీమాస్ ఫోరం ఆవిర్భావ సభకు కవులు, కళాకారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



**ఆలేరు :** స్థానిక కాటమయ్యనగర్‌లో జనావాసాల మధ్య పందులు తిరుగుతున్నాయి. ఇళ్ల మధ్య తిరుగుతుండడంతో చిన్న పిల్లలు భయపడుతున్నారని, తక్షణమే పందులను నిర్మూలించేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్ : 99485 38525**

# అరకొర వైద్యం

- మూతపడిన బేగంపేట, చల్లూరు పశువైద్య కేంద్రాలు
- వైద్య సిబ్బంది సరిపడాలేక ఇబ్బందులు

రాజాపేట :

వైద్యం అందించాల్సిన గ్రామీణ పశువైద్య కేంద్రాలు మూతపడటంతో మూగజీవాలు మృతి చెందుతున్నాయి. దాంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మండలంలోని బేగంపేటలో గ్రామీణ పశువైద్య కేంద్రం సిబ్బంది లేక ఆరు సంవత్సరాల క్రితం మూతపడగా, చల్లూరులోని గ్రామీణ పశువైద్య కేంద్రంలోని లైవ్‌స్టాక్ అసిస్టెంట్ (ఎల్ఎస్ఏ) ప్రమోషన్‌పై వెళ్లడంతో ఇది కూడా తెరుచుకోవడం లేదు. దీంతో ఇక్కడి రైతులు పశువులకు వైద్యం చేయించడం కోసం రఘునాథపురం, రాజాపేట గ్రామాలకు రావాల్సి వస్తుంది. పశువుల గర్భోత్పత్తి సమయంలో ఇబ్బంది అవుతుంది.

**మండలంలో ఇలా..**

మండలంలో సుమారు ఐదు వేల మంది రైతులు ఉండగా 10 వేల 110 ఆవులు, 11 వేల పాడిగేదెలు, 35 వేల గొర్రెలు, ఆరు వేల మేకలు ఉన్నాయి. 50 వేల వరకు పెరటికోళ్లు ఉన్నాయి. మండలంలో రాజాపేట, రఘునాథపురం గ్రామాల్లో మండల పశువైద్య కేంద్రాలు ఉండగా చల్లూరు, బేగంపేట, బొందుగుల గ్రామాల్లో గ్రామీణ పశువైద్య కేంద్రాలు ఉన్నాయి. ఇద్దరు మండల పశువైద్య కేంద్రాలకు ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు వెటర్నరి అసిస్టెంట్లు, ఇద్దరు అటెండర్లు మొత్తం ఆరుగురు ఉండాలి. గ్రామీణ పశువైద్య కేంద్రాల్లో ఇద్దరు గ్రామీణ పశువైద్యులు, ఇద్దరు ఎల్ఎస్ఏలు, ఇద్దరు అటెండర్లు మొత్తం ఆరుగురు ఉండాలి. కాగా మండలంలో మొత్తం 12 మంది వైద్య సిబ్బందికి ఆరుగురు మాత్రమే ఉండటంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.



చల్లూరులో మూతపడిన గ్రామీణ పశువైద్యశాల

**సిబ్బంది కొరత తీర్చాలి**



చల్లూరు, బేగంపేట గ్రామాల్లో పశువైద్య కేంద్రాలు మూతపడి పశువులకు సరిగా వైద్యం అందడంలేదు. సిబ్బంది లేక అరకొర వైద్యంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పశువుల వైద్యం కోసం ఇతర గ్రామాలకు వెళ్తున్నారు. సిబ్బందిని ఏర్పాటుచేసి రైతుల సమస్య తీర్చాలి.

– బడె ఎల్లయ్య చల్లూరు సర్పంచ్

**త్వరలో నియమిస్తాం**

మండలంలో సిబ్బంది కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. త్వరలో సిబ్బందిని ఏర్పాటు చేసి రైతుల సమస్య తీరుస్తాము. బేగంపేటలో వారంలోగా అవుట్‌సోర్సింగ్ కింద సిబ్బందిని ఏర్పాటు చేస్తాం.

– డాక్టర్ మదన్‌కుమార్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి

## న్యూస్ బాక్స్

### మండలస్థాయి క్రీడా సమావేశం



**మోటకొండూర్ :** మండలస్థాయి పాఠశాలల క్రీడల సమావేశాన్ని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బచ్చు లక్ష్మినారాయణ మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో ఈనెల 30న మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. టీకె రాజారెడ్డి, జ్యోతిరాజు, కృష్ణకుమారి, ఖాజా, దామోదర్, మహాదేవ్ రెడ్డి, సత్తిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మధుసూదన్, వినోద్‌కుమార్, రవిచందర్, నవనీత, నరేష్, సత్తిరెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.

### పచ్చదనంతోనే ఆరోగ్యం



**యాదగిరిగుట్ట :** పల్లెల్లో పచ్చదనం ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటా రని, అందుకోసం ప్రతి ఒక్క రూ ఉద్యమంలా మొక్కలను నాటా లని రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షుడు కొక్కలకొండ నిమ్మ య్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం చొల్లేరులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామంలోని దుర్గ మ్మ, కంఠమయ్య, బీరప్ప ఆలయాల వద్ద వంద వేప మొక్కలను నాటారు. సర్పంచ్ కొక్కలకొండ అరుణ, డాక్టర్ రంగయ్య, మంచికంటి వెంకటేష్, కొండల్‌రెడ్డి, జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, సీహెచ్.లక్ష్మణ్, టీజీ వెంకటేష్, వెంకటాచారి, కవిత, రమ్య, సంధ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

### ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

**మోత్కూరు :** ఈనెల 25 నుంచి గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని మోత్కూరు ఎస్ఐ ఎం.సత్యనారాయణ అన్నారు. బుధవారం మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో మోత్కూరు, అడ్డగూడూర్ మండలాల స్థాయి శాంతిసంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ మండపాలను ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. యాదగిరి, శ్రీను, మహేంద్రనాథ్, జయశ్రీ, ప్రమీళ, రమణ పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల మద్దతుతో ఉద్యమాలు

**యాదగిరిగుట్ట :** కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రీమియర్ పరిశ్రమపై ప్రజా సంఘాల మద్దతుతో ఉద్యమాలు చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూర్ ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ పరిశ్రమ కార్మికులు గత 37 రోజులుగా దీక్షలు చేస్తున్నారు. ఈ దీక్షలను బుధవారం జహంగీర్ సందర్శించి, కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మికులకు మెడికల్ ఇన్సూరెన్స్, వారసత్వ ఉద్యోగాలు అమలు చేయాలని కంపెనీ ఎదుట ఆందోళన చేస్తున్నా పరిశ్రమ యాజమాన్యం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికుల శ్రమతో యాజమాన్యం అభివృద్ధి చెందుతూ, వారికి అలవెన్స్‌లను ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. రూలింగ్‌లో ఉన్న బీఎంఎస్ కార్మికులకు తీరని ద్రోహం చేస్తుందని విమర్శించారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండమడుగు నర్సింహా, సీపీఐటీయూ మండల కార్యదర్శి గుండ్లపల్లి సత్యనారాయణ, పరిశ్రమ ప్రధాన కార్యదర్శి గంధమల్ల మాతయ్య, సీస రాజు, గుండ్లపల్లి నగేష్, గుర్రం ఎలేందర్, గవ్వల ఉమ, అన్నపూర్ణ, ముత్యాలమ్మ, బాలమణి, సుబ్బూరు సత్యనారాయణ, బుగ్గ శ్రీను, ఇట్టబోయిన లక్ష్మీనారాయణ ఉన్నారు.

### మతసామరస్య పరిరక్షణకు సహకరించాలి : ఎస్ఐ

**రాజాపేట :** మతసామరస్య పరిరక్షణకు సహకరించాలని ఎస్ఐ బీసన్న అన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా పీస్ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేవారు అనుమతి పొందాలన్నారు. పీస్ కమిటీ సభ్యులు తయ్యబ్అలీ, సర్పంచ్‌లు మల్ల సిద్దిఎల్లయ్య, గుర్రాల బాలమల్లు, ఇండ్ల పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలునాటి సంరక్షించాలి

**రాజాపేట :** మొక్కలు నాటి సంరక్షించాలని సర్పంచ్ చామకూరు గోపాల్‌గౌడ్, ఎంపీటీసీ భాగ్యమ్మ, తహసీల్దార్ రామమూర్తి అన్నారు. మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో బుధవారం గౌడ సొసైటీకి కేటాయించిన స్థలంలో ఈత మొక్కలను నాటారు. ఈఓపీఆర్‌డీ కొమ్మగల్ల యాదగిరి, ఈజీఎస్ టీఏ బాలరాజు, ఎఫ్ఏ ఉమ, గౌడ కులస్తులు గొడిశెల ఎల్లగౌడ్, భిక్షపతి, చిన్న ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

### నూతన భవనం ఏర్పాటు చేయాలి

**మోటకొండూర్ :** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న 350 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి వెంటనే ప్రభుత్వం నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ డివిజన్ నాయకుడు మామిడి ప్రవీణ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పేరపు శివ, పంగ రవి తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### లూజ్ వైర్లు సరిచేయాలి



**రాజాపేట :** గ్రామంలోని వ్యవసాయ బావులవద్ద విద్యుత్ లూజువైర్లు ఎక్కువగా ఉన్నాయి. తీగలు కిందికి వేలాడటంతో కర్రలను సపోర్టుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. వాటిని సరిచేసి రైతులకు ఇబ్బందులు తొలగించాలి. ఈదురు గాలులతో తీగలు అల్లుకుని ఫీజు కాలిపోతున్నాయి.

- బల్ల యాదేష్, రఘునాథపురం

### తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి



**రాజాపేట :** వ్యవసాయ బావులవద్ద విద్యుత్ తీగలు చేతి కందే ఎత్తులో ఉండి ప్రమాదకరంగా మారాయి. తీగలు అల్లుకుని తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. అధికారులు స్పందించి గ్రామంలోని వ్యవసాయ బావులవద్ద ఉన్న విద్యుత్ తీగలు సరిచేయాలి.

- చింతపండు శ్రీధర్, రఘునాథపురం


మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



## శివలింగంకు ఘన సన్మానం

**మోటకొండూర్ :** జిల్లా ఉత్తమ స్వచ్ఛంద సంస్థ అవార్డును అందుకున్న సురపంగ శివలింగంను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొల్లూరి వెంకటేష్, భూ మండ్ల నవీన్‌కుమార్, బొట్ల శ్రీనివాస్, గుండేటి నర్సింహ, వస్పరి బీరయ్య, భూమండ్ల అశోక్, బొట్ల నరేష్, కొల్లూరి మహేందర్, శ్రీశైలం పాల్గొన్నారు.

## ఆహ్లాదానిచ్చే చెట్లను పెంచాలి

**మోత్కూరు :** రోడ్లకు ఇరువైపులా ప్రయాణికులకు ఆహ్లాదానిచ్చే చెట్లను నాటాలని సింగిల్ విండో చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీపీ ఓర్సులక్ష్మి కోరారు. బుధవారం మండలంలోని ముశిపట్ల, రాగిబావి గ్రామాల మధ్య పంచాయతీరాజ్ రోడ్డుకు ఇరువైపులా నాలుగు కిలోమీటర్ల దూరంలో 400 మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. పంచాయతీరాజ్ జిల్లా ఈఈ జోగారెడ్డి, ఆలేరు డీఈఈ రాములు, ఎంపీడీఓ కె.వెంకటనర్సయ్య, తహసీల్దార్ జి.దశరథనాయక్, సర్పంచ్ బుషిపాక చంద్రమ్మ పాల్గొన్నారు.

## కేసు నమోదు

**యాదగిరిగుట్ట :** మండల పరిధిలోని పెద్దకందుకూర్‌కు చెందిన వెంకటేష్ అనే వ్యక్తిపై బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఎస్ఐ-2 నాగిరెడ్డి చెప్పిన వివరాల ప్రకారం.. పెద్దకందుకూర్ గ్రామానికి చెందిన నగేష్ అదే గ్రామానికి చెందిన వెంకటేష్‌కు రూ.40వేలు ఇవ్వాలి. తనకు డబ్బులు ఇవ్వాలని వెంకటేష్ మంగళవారం రాత్రి తమ ఇంటి మీదకి వెళ్లి గొడవకు దిగి, దుర్భాషలాడినట్లు నగేష్ ఫిర్యాదు చేశాడు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ-2 నాగిరెడ్డి వెల్లడించారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాజాపేట :** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చామకూరు గోపాల్‌గౌడ్, ఈఓపీఆర్‌డీ కొమ్మగల్ల యాదగిరి అన్నారు. బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో పనులు ప్రారంభించారు. జమీల్, బాలరాజు, ఎఫ్ఏ ఉమ పాల్గొన్నారు.

## వర్క్‌షాప్ పోస్టర్ల ఆవిష్కరణ

**మోత్కూరు :** వచ్చే నెల 8,9,10 తేదీల్లో హైదరాబాద్‌లోని జలవిహార్ నెక్లెస్‌రోడ్డులో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫొటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ వర్క్‌షాప్ పోస్టర్లను బుధవారం మోత్కూరు మండల కేంద్రంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. గుండు శ్రీను, అనిల్, రమేష్, జిక్కి, వీరస్వామి, నాగరాజ్, జనార్దన్, సురేష్, షాకీర్ పాల్గొన్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

**మోటకొండూర్ :** కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట సెప్టెంబర్ 1న ఖిలాఫత్ దీక్ష చేపట్టనున్నట్లు టీఎస్ సీపీఎస్ఈఏ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల నరేష్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. బచ్చు లక్ష్మీనారాయణ, విశ్వరూపం, కె.శ్రీనివాస్, గడసంతుల మధుసూదన్, రాజారెడ్డి, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రమాదకరంగా గుంత**

**ఆలేరు :** వరంగల్-హైదరాబాద్ (163) జాతీయ రహదారిపై ఆలేరు రైల్వేగేట్ వద్ద ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

# ప్రసవాల సంఖ్య పెరగాలి

- ప్రభుత్వాస్పత్రులకు గర్భిణులు వచ్చేలా చూడాలి
- కలెక్టర్ అనితారామచంద్రన్

**ఆలేరు :** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని కలెక్టర్ అనితారామచంద్రన్ వైద్యాధికారులకు సూచించారు. మండలంలోని శారాజీపేట పీహెచ్‌సీని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం జరిగితే రూ.12వేల విలువగల కేసీఆర్ కిట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ నెలలో శారాజీపేట పీహెచ్‌సీలో 8 కాన్పులు జరగడం ప్రభుత్వ ఆస్పత్రుల బలోపేతానికి చిహ్నం అన్నారు. ఆమె వెంట ఎంపీపీ కాసగళ్ల అనసూయ, సర్పంచ్ బెంజారం రజని, ఎంపీటీసీ రచ్చ కావ్యశ్రీ, వైద్యాధికారి జ్యోతిబాయి ఉన్నారు.

## సామాజిక న్యాయమే టీమాస్ లక్ష్యం

**మోటకొండూర్:** తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం–సమగ్రాభివృద్ధే లక్ష్యంగా టీమాస్ పోరాడుతుందని టీమాస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురపంగ శివలింగం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన టీమాస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ హామీలను విస్మరించి పాలన చేస్తున్నారని విమర్శించారు. బొలగాని జయరాములుగౌడ్, దాసరి పాండు, బొట్ల శ్రీనివాస్, బాల్ల రామకృష్ణ, ఎండీ.బురాన్, నర్సింహాచారి, మోటె అంజయ్య, నాగరాజు పాల్గొన్నారు.

## ప్రజలపక్షాన ఉద్యమాలు

**యాదగిరిగుట్ట :** తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో వివక్షకు గురవుతున్న ప్రజల పక్షాన టీమాస్ ఉంటుందని ఆ ఫోరం రాష్ట్ర నాయకుడు కల్లూరి మల్లేశం అన్నారు. యాదగిరిగుట్టలో బుధవారం నిర్వహించిన టీ మాస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్.కే లతీఫ్, రాములుగౌడ్, క్రాంతి,బాలరాజు, ఇస్తారి, జానకీరామ్, పోశెట్టి, రాంచందర్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

**మోత్కూరు :** యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని ఏ.ఆర్ గార్డెన్స్‌లో ఈనెల 29న నిర్వహించనున్నట్లు టీమాస్ ఫోరం రాష్ట్ర ఆఫీస్ బేరర్ రమేష్ కోరారు. బుధవారం స్థానిక ఎస్.ఎం ఫంక్షన్‌హాల్‌లో టీమాస్ ఫోరంపై మండలస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సదానందరావు, నర్సింహ్మ, శ్రీను, బిక్షపతి, దేవేంద్రచారి, శ్యామల శ్రీరాములు, సత్యనారాయణచారి, అవిలయ్య పాల్గొన్నారు.

## నూతన పాలసీలను అమలు చేయాలి

**మోటకొండూర్ :** రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ప్రతి సంవత్సరం లైసెన్స్ రెన్యూవల్ విధానానికి స్వస్తి చెప్పి శాశ్వత లైసెన్సు విధానం అమలు చేయాలని గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు అయిలి సత్తయ్యగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు–సెప్టెంబర్ నెలల్లో ఆందోళనలు నిర్వహించాలని కోరుతూ బుధవారం కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. సత్యనారాయణగౌడ్, మల్లేష్‌గౌడ్, అంజయ్యగౌడ్, తాళ్లపల్లి వెంకటయ్యగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చాలి : పాండు

**ఆలేరు :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పాండు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఈ నెల 29న జరిగే టీ-మాస్ సభను జయప్రదం చేయాలని బుధవారం కరపత్రాలను విడుదల చేశారు. పోల్, ఎంఏ ఎక్బాల్, ఐలయ్య, సత్యం, నర్సయ్య, బాలరాజు, మహేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

## కందిగడ్డతండాలో హరితహారం



**ఆలేరు :** మండలంలోని గుండ్లగూడెం మధిర గ్రామంలో కంది గడ్డతండాలో హరితహారం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. సర్పంచ్ దూసరి విజయ, ఎస్సై నర్సింహులు, ఈఓపీఆర్డీ వీరస్వామి, పీఆర్ఏఈ శ్రీనివాస్, ఏపీఓ బాలస్వామి, జంగమ్మ, మాలోతు బుజ్జి, దూసరి ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

**రాస్తారోకో..**

హరితహారం కార్యక్రమానికి కలెక్టర్ అనితారామచంద్రన్ విచ్చేస్తున్నట్లు ఎదురు చూడగా ఆమె రాకపోవడంతో కందిగడ్డతండా వాసులు వరంగల్–హైదరాబాద్ (163) జాతీయ రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నర్సింహులు జోక్యం చేసుకొని వారికి సర్దిచెప్పడంతో వారు విరమించారు.



**Zone Guide**

## 30,31వ తేదీల్లో స్కూల్ గేమ్స్

**అడ్డగూడూర్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను స్థానిక అడ్డగూడూర్ మండల జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 30,31న నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి మన్నె అంజయ్య బుధవారం తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో అండర్ 14, అండర్ 17 బాలబాలికలు పాల్గొనాలని ఆయన కోరారు.

## విద్యార్థుల రాస్తారోకో

**మోటకొండూర్ :** మండల పరిధిలోని కాటేపల్లి గ్రామం నుంచి భువనగిరికి విద్యార్థులు వెళ్లేందుకు వీలుగా బస్సు సౌకర్యాన్ని మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. పలుమార్లు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవటంతో రాస్తారోకో చేస్తున్నట్లు తెలిపారు. భరత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జీఓ 6ను రద్దు చేయాలని వినతి

**రాజాపేట :** జీఓ 6ను రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీలోని నేషనల్ ఫిషరీస్ కమిషనర్ పాల్‌పాండే, చీఫ్ కమిషనర్ ఎన్‌కే బాగ్రిని బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా గంగపుత్ర సంఘం నాయకులు కలిశారు.జీఓ 6 ద్వారా పూర్వ గంగపుత్ర సంఘం సభ్యులకు అన్యాయం జరుగుతుందని, రద్దు చేయాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో గౌటి లక్ష్మణ్, పబ్బు రమేష్, పూస సత్యనారాయణ, శ్రీనివాస్, పబ్బు నారాయణ, దుప్పల్లి సాయి, రాచమల్ల శ్రీనివాస్, రచ్చర్ల రమేష్ పాల్గొన్నారు.

## పరిహారం మంజూరు చేసేందుకు సర్వే



**మోత్కూరు :** మండలానికి సాగునీరు అందించే బునాదిగాని కాల్వ నిర్మాణంతో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లింపు కోసం గుర్తింపు సర్వేను బుధవారం మండలంలోని ఆరెగూడెం గ్రామ శివారులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసీల్దార్ జి.దశరథనాయక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, వెంకటేశం, శంకర్ పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ

**బీసన్న**
**అంశం : వినాయక చవితి**
**ఎస్ఐ**



**రాజాపేట :** వినాయక చవితిని ప్రజలంతా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపన, మైక్ సెట్టు ఏర్పాటు కోసం పోలీసు శాఖా అధికారుల అనుమతి తప్పనిసరిగా పొందాలని రాజాపేట ఎస్ఐ బీసన్న తెలిపారు.

**సాక్షి :** వినాయకచవితి సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

**ఎస్ఐ :** వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా మత సామరస్య పరిరక్షణ కోసం అన్ని మతాల పెద్దలు, రాజకీయ నాయకులు, పీస్ కమిటీతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తున్నాము.

**సాక్షి :** వినాయకుల విగ్రహాల ఏర్పాటు సందర్భంగా మైక్‌సెట్లు, డీజేల ఏర్పాటుకు అనుమతులు ఇస్తున్నారా, ఇస్తే అనుమతి ఎవరిద్వారా పొందాలి?

**ఎస్ఐ :** డీజేలకు అనుమతి లేదు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఒక వెబ్‌సైట్‌ను ఏర్పాటుచేశారు. అందులో విగ్రహాల ఏర్పాటుకు నిర్వాహకులు ముందుగా ఆన్‌లైన్ ద్వారా అనుమతి పొంది. పూర్తి వివరాలను స్థానిక పోలీసులకు తెలియపరచాలి.

**సాక్షి :** వినాయక విగ్రహాల ఏర్పాటు చేసేవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

**ఎస్ఐ :** మండపాల్లో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలి. నిమజ్జనం సమయం పోలీసులకు తెలియజేయాలి. మైక్ సౌండ్ ఉండకూడదు. మంటపాల్లో మద్యపానం సేవించరాదు.





సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట మురుగు గుంత ఉండడంతో దుర్వాసన వెద జల్లుతోంది. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46241

# సమస్యల వలయంలో సబ్‌స్టేషన్లు



ప్రహరీ లేని జనగాం సబ్‌స్టేషన్

- రోడ్డుసౌకర్యం, ప్రహరీ లేక అవస్థలు
- పట్టించుకోని అధికారులు

**సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్లు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కనీసం రోడ్డు సౌకర్యం, ప్రహరీ వంటి కనీస వసతులు కూడా లేవు. విద్యుత్ ప్రమాదకరం అని తెలిసినప్పటికీ రక్షణ చర్యలు నామమాత్రంగా ఉన్నాయి. మండలంలో సంస్థాన్ నారాయణపురం, జనగాం, సర్వేల్‌లలో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. సంస్థాన్ నారాయణపురంలో సబ్‌స్టేషన్‌కు వెళ్లే దారి అంతా కంకర రాళ్లతో ఉంది. గేటు కూడా సరిగ్గా లేదు. సబ్‌స్టేషన్ ఆవరణమంతా కంపచెట్లు పెరిగాయి. మండల విద్యుత్ శాఖ కార్యాలయం కూడా ఇదే సబ్‌స్టేషన్ ఆవరణలోనే నిర్వహిస్తున్నారు. సబ్‌స్టేషన్ అడుగు భాగంలో కంకర పోయాల్సి ఉన్నప్పటికీ అలాగే వదిలేశారు. వర్షాకాలంలో భూమి తడిస్తే విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉండడంతో ఆపరేటర్లు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా జనగాం విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ప్రహరీ లేదు. ఉన్న గేటు కూడా కూలిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ గడ్డి మొలిచి ఉంది. దాంతో పాటు కంకర కూడా లేదు. రాత్రి వేళ విద్యుత్ ఫీడర్లు మార్చడం కత్తిసాము లాంటిదే. ఎప్పటికప్పుడు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. స్తంభాలకు కూడా రంగులు వేయాల్సి ఉన్నప్పటికీ, నామమాత్రంగానే వేస్తున్నారు. దీంతో సమస్యలతోనే, ప్రాణాలతో చెలగాటమాడుతూ పనిచేస్తున్నారు.

### సబ్‌స్టేషన్ ఏర్పాటయ్యేదెప్పుడో..

మండలంలోని జనగాం సబ్‌స్టేషన్‌పై అదనపు భారం పడుతుండడంతో బోటుమీదితండాకు సబ్‌స్టేషన్ మంజూరైంది. మంజూరై చాలా నెలలు గడుస్తున్నప్పటికీ స్థల సమస్యతో పనులు ముందుకు కదలడం లేదు. అధికారులు స్పందించి సబ్‌స్టేషన్ పనులను చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## న్యూస్ బాక్స్

### విద్యాభివృద్ధికి దాతలు ముందుకురావాలి





**సంస్థాన్ నారాయణపురం :** విద్యాభివృద్ధికి దాతలు తమకు తోచిన మేరకు సాయం చేయడానికి ముందుకు రావాలని నల్లగొండ డీఈఓ వై.చంద్రమోహన్ అన్నారు. గజం రాములు-రాంబాయమ్మల మనువరాలు సాయినైసా జ్ఞాపకార్థం మండలంలోని పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన స్టేజీని బుధవారం ప్రారంభించారు. సాయినైసా జ్ఞాపకార్థం తల్లిదండ్రులు గజం మురళి-మమతలు విద్యార్థులకు కావాల్సిన వైట్ మార్కర్ బోర్డులకు గానూ రూ.50వేలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శేఖర్‌కు అందజేశారు. కార్యక్రమంలో నల్లగొండ డీసీఎంఎస్ డైరెక్టర్ రాపోజు దత్త గణేష్, సర్పంచ్ నల్లగొండ కళమ్మ, ఎంపీటీసీ సామల వెంకటేశం, ఎస్‌ఎంసీ చైర్మన్ జి.ఉమాశంకర్, ఉపాధ్యాయులు బి.హైమావతి, కె.సంతోషకుమారి, సీహెచ్.రాములు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**చౌటుప్పల్ :** మండలంలోని మసీదుగూడెం గ్రామానికి చెందిన చెక్క ఇందిరమ్మకు మంజూరైన 12వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పినింటి సత్తిరెడ్డి, నాయకులు వాకిటి సత్తిరెడ్డి, వాకిటి భూపాల్‌రెడ్డి, గూడూరు నర్సిరెడ్డి, శివారెడ్డి, రవీందర్‌రెడ్డి, పాండురెడ్డి ఉన్నారు.

### పాఠశాలపై చర్య తీసుకోవాలని వినతి

**చౌటుప్పల్ :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మండల కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలపై చర్య తీసుకోవాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో డీటీ రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, ముత్యాలు, సాయి, శివ, పవన్, అరుణ్, శివశంకర్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

# లారీని ఢీకొన్న గరుడ బస్సు

## 15 మంది గాయాలు





ప్రమాదానికి గురైన బస్సు

**చౌటుప్పల్ :** అత్యంత వేగంగా దూసుకుపోతున్న బస్సు ఒక్కసారిగా ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటన చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద 65వ నంబరు జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురికి తీవ్రగాయాలవ్వగా పది మంది స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ ఆటోనగర్ డిపోకు చెందిన గరుడ బస్సు హైదరాబాద్‌కు వెళ్తుంది. దండుమల్కాపురం వద్దకు రాగానే ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న హైదరాబాద్‌లోని బండ్లగూడకు చెందిన పేతని ఫణికుమార్(38), మణికొండకు చెందిన పి.రమాదేవి(56), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నానికి చెందిన ఎ.అప్పలరాజు(47), గుంటూరు జిల్లా రేపల్లె కు చెందిన డివిఎన్‌రామకృష్ణ(38), తాడేపల్లికి చెందిన పి.రేణుక(24)లు తీవ్రంగా గాయపడ్డారు. మరో పది మందికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. బస్సు డ్రైవర్ నిద్రలో ఉండడం మూలంగా ఈ ఘటన జరిగినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇరు వాహనాల డ్రైవర్లకు ఎలాంటి గాయాలవ్వలేదు. సీఐ నవీన్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళా భవనంతో ప్రయోజనం



పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ లావణ్య

**చౌటుప్పల్ :** మహిళా భవనం నిర్మాణంతో సమభావన మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని సర్పంచ్ బొంగు లావణ్య అన్నారు. మండల కేంద్రంలోని మణికంఠ కాలనీలో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న మహిళా భవన నిర్మాణానికి బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల సమావేశాలకు సమభావన సంఘాల మహిళలకు ఇప్పటి వరకు ఎలాంటి భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొనేవారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడ్డు ఉపేంద్రమ్మ, దండ అరుణ్‌కుమార్, మునుకుంట్ల పద్మావతి, ఎండీ.బాబాషరీఫ్, కాసోజు గోవర్ధనాచారి, విప్లవ్, నాయకులు బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, భూపాల్, అతహర్, శ్రీనివాసచారి, జ్యోతి, హైమావతి, శ్రీవిద్య, పుష్పలత, నీరజ పాల్గొన్నారు.

### యూనిఫాం పంపిణీ

**రామన్నపేట :** మండలంలోని జనంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరాచేసిన యూనిఫామ్‌ను బుధవారం స్థానిక సర్పంచ్ పోచబోయిన మల్లేశం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ పందుగ సునీత, ప్రధానోపాధ్యాయుడు కె.రాధాకిషన్, దామోదర్‌రావు, మేఘరాజు, జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలో 'స్వచ్ఛభారత్'



చెత్తను తొలగిస్తున్న జేసీబీ

**సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం. జీ. వెంకటేశ్వర్లు ఆవరణను జేసీబీతో చదును చేయించారు. సుమారు 7 గంటల పాటు జేసీబీతో చదును చేయించి విద్యార్థులకు ఆటస్థలంగా మార్చారు.

### అనాథాశ్రమంలో వైద్యశిబిరం

**చౌటుప్పల్ :** మండల కేంద్రంలోని అమ్మనాన్న అనాథాశ్రమంలో బుధవారంస్థానిక ప్రభుత్వాస్పత్రి వైద్యులు వైద్యశిబిరం నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న మతిస్థిమితం లేనివారికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.


మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

## స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

**సంస్థాన్ నారాయణపురం :** షెడ్యూల్ తెగల (ఎస్టీ)కు స్వయం ఉపాధి కల్పించేందుకు గానూ మంజూరు చేసిన పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ సరస్వతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం యూనిట్లు 55కు గానూ స్వయం ఉపాధి యూనిట్లు–27, వ్యవసాయ సంబంధిత యూనిట్లు–16, పశుగణాభివృద్ధికి సంబంధించిన యూనిట్లు–12 ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన షెడ్యూల్ తెగల లబ్ధిదారులు సెప్టెంబర్ 15 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మానవహక్కుల కమిషన్‌కు వినతి

**సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని జనగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాహక్కు, ఆహార హక్కును దూరం చేస్తున్న ఉపాధ్యాయులపై, అధికారులపై చర్య తీసుకోవాలని ఉస్మానియా విశ్వ విద్యాలయం దళిత, వామపక్ష, మైనార్టీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మానవహక్కుల కమిషన్‌కు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సరిగ్గా రాకుండా, పాఠశాలకు వచ్చినా, తరగతి గదులలో నిద్రపోవడం లాంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు రెహమాన్ తదితర నాయకులున్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



**చౌటుప్పల్ :** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీఐ ఎస్.నవీన్‌కుమార్ అన్నారు. వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంగు లావణ్య, వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలు పాలడుగు రజిత, మంచికంటి భాస్కర్, మిర్యాల చంద్రమౌళి, మంచికంటి ప్రమీల,నాంపల్లి అమృత, గట్టు లక్ష్మి, లావణ్య, ధనలక్ష్మి, కావ్య, శైలజ, సంగీత, సుష్మ, భాగ్య, రమ, మాధురి, వెంకటయ్య పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఎస్ఐకి సన్మానం

**సంస్థాన్ నారాయణపురం :** జిల్లా ఉత్తమ ఎస్ఐగా అవార్డు అందుకున్న కె.మల్లీశ్వరిని మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన జైహనుమాన్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బంగారు వెంకటేష్, ఏనుగుల బాబు, పాల్వాయి జగదీష్, పద్మనబోయిన శ్రీకాంత్, సిలివేరు రాజుకుమార్, పగిళ్ల కుమార్, శంకర్, ప్రవీణ్, శివ పాల్గొన్నారు.

## ట్రీ గార్డులతో మొక్కలకు రక్షణ

**చౌటుప్పల్ :** ట్రీ గార్డులతో మొక్కలకు ఎంతో రక్షణ ఉంటుందని ఎంపీడీఓ గుమ్మి రజిత అన్నారు. మండలంలోని ఓ పరిశ్రమ ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో ఉన్న మొక్కల రక్షణ నిమిత్తం ట్రీ గార్డులను అందించింది. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శేషాద్రి, లక్ష్మి, ధనుంజయ్య, చౌదరి తదితరులు పాల్గొన్నారు.





## హోరాహోరీగా క్రీడాపోటీలు

**రామన్నపేట :** జిల్లాస్థాయి బాలుర కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను ఎంపిక చేసేందుకు బుధవారం మండలస్థాయి క్రీడాపోటీలను నిర్వహించారు. అండర్–14, అండర్–17 విభాగాల్లో సెలక్షన్స్‌కోసం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు.

# ఖరీఫ్ రుణ లక్ష్యాన్ని పూర్తిచేయాలి

### డీఆర్‌డీఓ వెంకట్రావ్



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ వెంకట్రావ్

**రామన్నపేట :** ఖరీఫ్–2017 రుణ లక్ష్యాన్ని బ్యాంకర్లు నూరుశాతం పూర్తి చేయాలని డీఆర్‌డీఓ ఎల్.వెంకట్రావ్ కోరారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన రామన్నపేట, సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్, వలిగొండ మండలాలకు చెందిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడంలో చాలా బ్యాంకులు వెనుకబడి ఉన్నాయని చెప్పారు. రైతుల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించాలని, వ్యవసాయశాఖ అధికారులు, బ్యాంకర్లను కోరారు. 2018 జనవరి 1 నుంచి ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు బ్యాంకుల ద్వారానే వేతనాలు చెల్లించనున్నట్లు తెలిపారు. కూలీలు జీరో బ్యాలెన్స్‌తో కూడిన ఖాతాలను తెరవడానికి బ్యాంకర్లు సహకరించాలని కోరారు. నవంబర్ 15లోగా ఉపాధికూలీలంతా ఖాతాలను తెరిచే విధంగా ఉపాధి సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఖాతాలను తెరిచే ప్రక్రియను ప్రారంభించిన నెల రోజుల్లో 3,22,244 జాబ్‌కార్డులు ఉండగా ఇప్పటివరకు కేవలం 19,453 కూలీల ఖాతాలను మాత్రమే తెరిచినట్లు చెప్పారు. ఇది బ్యాంకర్లు, ఉపాధి సిబ్బంది సమన్వయ లోపానికి నిదర్శనమన్నారు. 2013లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విడుదలైన సబ్సిడీ లబ్ధిదారులకు అందకుండా బ్యాంకుల్లోనే మురుగుతుండడం దురదృష్టకరమని అన్నారు. నాబార్డు ఏజీఎం బి.దయామృత మాట్లాడుతూ బ్యాంకర్లు పంట రుణాలు ఇస్తేనే రైతులు ఫసల్‌బీమా యోజన పథకం ద్వారా లబ్ధిపొందే అవకాశం ఉందని అన్నారు. బ్యాంకర్లు రైతులకు టర్మ్‌లోన్లు, చేనేతకార్మికులకు ముద్రరుణాలు విరివిగా ఇవ్వాలని కోరారు. స్టాండప్ ఇండియాపథకం అమలుకు బ్యాంకులు ముందుకురావాలని, కూరగాయల సాగును ప్రోత్సహించాలని కోరారు. బ్యాంకు ఖాతాలు ప్రారంభించడానికి కొందరు బ్యాంకర్లు పాన్‌కార్డులు కోరడం సమంజసం కాదని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకుడు పి.హరినాథ్‌బాబు, ఎల్‌డీఎం పి.శ్రీనివాస్, గిరిజన సంక్షేమశాఖాధికారి మంగ్తా, వివిధ మండలాల ఎంపీడీఓలు కె.జానకిరెడ్డి, డి.విజయ, రజిత, ఈఓపీఆర్డీ పి.శ్రీరాములు పాల్గొన్నారు.

# మట్టి గణపయ్యను నిలబెట్టాలని తీర్మానం



తీర్మానం చేస్తున్న మునిపంపుల గ్రామస్తులు

**రామన్నపేట :** మండలంలోని మునిపంపుల గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఒకే గణపయ్యను నిలబెట్టాలని, అదికూడా మట్టితో చేసినదై ఉండాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామసర్పంచ్ కూనూరు రాములమ్మ అధ్యక్షతన బుధవారం ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీల నాయకులు, యువజన, కులసంఘాల బాధ్యులు స్థానిక ఉమామహేశ్వర ఆలయంలో సమావేశమయ్యారు. గ్రామంలోని ప్రజలందరినీ ఒకేతాటిపైకి తీసుకురావాలనే ఉమామహేశ్వర ఆలయధర్మకర్తతోపాటు, మరికొందరి సూచన మేరకు గ్రామంలో ఒకే వినాయకుడి ప్రతిమను నిలబెట్టాలనే ప్రతిపాదనపై చర్చించారు. అందరి అభిప్రాయం మేరకు నూతన ఆలయ ప్రాంగణంలో మట్టి వినాయకుడిని నిలబెట్టి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రతీ సంవత్సరం ఇదే పద్ధతిని అవలంబించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారి, ఉపసర్పంచ్ యాదాసు యాదయ్య, మామిడి పద్మారెడ్డి, కట్ట యాదయ్య, రచ్చ లక్ష్మణ్, మామిండ్ల శేషాద్రి, ఉయ్యాల లక్ష్మినర్సు, చొల్లేటి ప్రభాకరాచారి, జోగుల శ్రీను, తొల్పునూరి చంద్రశేఖర్, బూడిద భిక్షం, మాటూరి నరేందర్, జితేందర్, టి.వెంకటేశం, ఎం.పాండురెడ్డి, అంజయ్య, గోపాల్, ఎం.క్రిష్ణ, బి.కిరణ్, కె.వెంకటేశం, పి.యాదయ్య, అంజయాచారి, అశోక్‌రెడ్డి, కట్కూరి భిక్షం, వై.దుర్గయ్య, గాదె సురేష్, జె.నవీన్ పాల్గొన్నారు.

## Zone Guide

### నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**రామన్నపేట :** కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను ఈనెల 24న లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ జి.లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు స్థానిక జేపీ గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

### బీజేపీ దళితమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శ్రీనివాస్



**రామన్నపేట :** బీజేపీ దళితమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఇంద్రపాలనగరానికి చెందిన నల్ల శ్రీనివాస్ నియామకమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీపటిష్ఠతకు కృషిచేస్తానని తెలిపారు.

### గీత సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా భిక్షమయ్య



**చౌటుప్పల్ :** బీజేపీ గీత సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా మండలంలోని ఎస్.లింగోటం గ్రామానికి చెందిన లోడె భిక్షమయ్య నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, గీతసెల్ జిల్లా కన్వీనర్ దంతూరి సత్తయ్యలు బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

### పీఆర్‌టీయూ టీఎస్ మండల కమిటీ ఎన్నిక

**సంస్థాన్ నారాయణపురం :** పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ ఉపాధ్యాయ ఎన్నికలు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా ఎవి.నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.చలపతిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా నర్సింహనాయక్, మహిళా ఉపాధ్యక్షురాలిగా కె.అండాలు, కార్యదర్శిగా డి.రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మోటె సత్తయ్య వ్యవహరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎ.రవీందర్, ఉపేందర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ



**సరస్వతి**
**అంశం : హరితహారం**
**ఎంపీడీఓ**

**సంస్థాన్ నారాయణపురం:**

**ప్రశ్న:** హరితహారంలో మొక్కలు నాటే లక్ష్యం ఎంత? ఇప్పటి వరకు ఎంతశాతం నాటారు?

**జవాబు :** మండలంలో 14 గ్రామపంచాయతీలకు కలిపి 5.60లక్షల మొక్కలు నాటాలి. ఇప్పటి వరకు 1.80లక్షల మొక్కలు నాటాం.

**ప్ర:** లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు అందుబాటులో ఉన్నాయా?

**జ:** లక్ష్యానికి సరిపడా మొక్కలు ఉన్నాయి. వర్షాకాలం పూర్తయ్యే లోపు అన్ని మొక్కలు నాటుతాం.

**ప్ర:** హరితహారంలో పండ్ల మొక్కలు ఏమైనా నాటుతున్నారా?

**జ:** హరితహారంలో పండ్ల మొక్కలను కూడా పంపిణీ చేస్తున్నాం. అందులో వివిధ రకాల పండ్ల మొక్కలు ఉన్నాయి. ఇప్పటికి 93,600పండ్ల మొక్కలను పంపిణీ చేశాం.

**ప్ర:** నాటిన మొక్కల సంరక్షణ చర్యలు ఎలా చేపట్టారు?

**జ:** వర్షాలు కురుస్తుండడంతో నాటిన మొక్కలన్నీ బతుకున్నాయి. మొక్క ఎండుబారే పరిస్థితి కనబడితే ఉపాధిహామీ పథకంలో మొక్కలకు నీరు పోసి బతికిస్తున్నాం. మొక్కలను ఏవి తినకుండా కంపతో చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాం.